

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 397 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 20 ఏప్రిల్ 2025 | వెల : 4/-



## కూటి కోసం కోటి తిప్పలు

### కూలి పనికి కుమురంభీం మనవడు

- ప్రభుత్వం గతంలో ఐదెకరాల సాగుభూమి ఇచ్చినప్పటికీ.. తలదాచుకునేందుకు ఇల్లు లేదు
- గతంలో గుస్సాడీ రాజుకు ఇచ్చిన గౌరవం మాదిరిగానే.. తనను గుర్తించి ఆదుకోవాలని విజ్ఞప్తి

కెరమెరి (ఆసిఫాబాద్)

గిరిజన వీరుడు కుమురం భీం మనవడు కుమురం సోనేరావు.. చేతిలో చిల్లి గవ్వలేక ఉపాధి పనులకు వెళ్తున్నాడు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలం దోబే గ్రామానికి చెందిన కుమురం సోనేరావు, గౌరుబాయి దంపతులు.. పదిహేను - మిగతా3లో

# తెలంగాణలో డ్రైపోర్ట్



- దిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా?
- తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించాం
- ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం
- “టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించాం
- మూసీ నది ప్రక్షాళనకు కొంత మంది అడ్డుపడుతున్నారు
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం.
- జపాన్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడి తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. “టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించాం. మూసీ నది ప్రక్షాళనకు కొంత మంది అడ్డుపడుతున్నారు. దిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు- మిగతా3లో




# ధాన్యం కొనుగోళ్లపై ఆరా

- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలి
- ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా
- ధాన్యం కొనుగోళ్లపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమీక్ష


హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. “ ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలి” అని ఉత్తమ్ సూచించారు.

# ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం

ఈ మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ-ఎన్సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, "నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను" అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు



ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్-తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి, పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకంద్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.


# రెండు దశాబ్దాల తర్వాత 'బంధం' కలుస్తోంది!

ఎన్నో ఏళ్లుగా 'రాజకీయ కత్తులు' దూసుకుంటూనే ఉన్నారు.. ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూనే ఉన్నారు. వీరి వైరం సుమారు రెండు దశాబ్దాల నాటిది. ఒకప్పుడు కలుసున్న బంధం.. చాలా ఏళ్ల పాటు దూరంగానే ఉంటూ వచ్చింది. అది రాజకీయ వైరం కావడంతో ప్రజల్నే నమ్ముకుని పోరాటం సాగించారు. వారిలో ఒకరు ఉద్ధవ్ ఠాక్రే అయితే.. ఇంకొకరు రాజ్ ఠాక్రే. వరుసకు సోదర బంధం వారిది. కానీ శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే జీవించి ఉన్న కాలంలోనే రాజ్ ఠాక్రే బయటకు వచ్చేశారు. శివసేనలో విభేదాల కారణంగా రాజ్ ఠాక్రే అక్కడ ఇమడలేక బయటకు వచ్చేశారు. ఎమ్మెన్నెస్ అంటూ పార్టీ స్థాపించి తన ఉనికిని మహారాష్ట్రలో చాటుకునే యత్నం చేశారు. కానీ ఆయన ఆశించిన ఫలితాలు ఏమీ చూడలేకపోయారు. చివరకు ఉద్ధవ్ ఠాక్రేతో కలిసేందుకు సిద్ధమయ్యారు రాజ్ ఠాక్రే.

**శివసేనతో కలుస్తా..**

ప్రస్తుతం మహారాష్ట్రలో సైతం హిందీ భాషా యుద్ధం నడుస్తోంది. తమకు థర్డ్ లాంగ్వేజ్ గా హిందీని తప్పనిసరి చేయాలని కేంద్రం చూస్తోంది. కేంద్ర ప్రభుత్వపు త్రి భాషా విధానంలో భాగంగా హిందీ థర్డ్ లాంగ్వేజ్ అంశాన్ని పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే కాబట్టి ఇక్కడ పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శివసేన(యూబీటీ)తో పాటు రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఎమ్మెన్నెస్ కూడా దీన్ని వ్యతిరేకిస్తోంది. అందుకే తాము ఒక్కటిగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు రాజ్ ఠాక్రే తెలిపారు. ఫిల్మ్ మేకర్ మహేష్ మంజ్రేకర్ నిర్వహించిన పాడ్ కాస్ట్ లో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. తమ మధ్య ఉన్న విభేదాల్ని పక్కన పెట్టి రాష్ట్రం కోసం ఒక్కటవ్వాలని ఉందని పేర్కొన్నారు. శివసేనతో కలిసి పోరాటం చేయటానికి నిశ్చయించుకున్నానని, అది కూడా వారికి ఇష్టమైతేనే అంటూ రాజ్ ఠాక్రే పేర్కొన్నారు. ఇక్కడ మరాఠీల కమ్యూనిటీని రక్షించడంతో పాటు మరాఠీ భాషను కాపాడుకోవడం ముఖ్యమన్నారాయన.

**మరి ఉద్ధవ్ ఏమన్నారంటే..**





తనతో రాజ్ ఠాక్రే కలుస్తానంటే ఏమీ ఇబ్బంది లేదన్నారు. తమ మధ్య భేదాభిప్రాయల కారణంగా ఎవరికి వారు అన్నట్లు ఉంటున్నామని, రాజ్ వస్తానంటే తనకు అభ్యంతరం ఏమీ లేదన్నారు. కాకపోతే మరాఠీ కమ్యూనిటీని వ్యతిరేకించే శక్తులను వెంటబెట్టుకు రావద్దని తన కండిషన్ అంటూ ఉద్ధవ్ పేర్కొన్నారు. ' మన శత్రువర్గాన్ని ఇంటికి ఆహ్వానించి.. వారికి భోజన తాంబూలం ఇచ్చే సాంప?ద్రాయాన్ని రాజ్ ఠాక్రే వదిలేతేనే తనతో కలవచ్చన్నారు. ఇక్కడ ఇద్దరికీ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. 2024 లోక్ సభ ఎన్నికల సమయంలో ఎమ్మెన్నెస్.. ఎన్డీఏకు దగ్గరై వారికి మద్దతిచ్చింది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిపై అసహనంతో ఉన్న రాజ్ ఠాక్రే.. శివసేన(యూబీటీ) తో కలవడానికి సిద్ధం కావడం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

**20 ఏళ్ల కిందటే.. బయటకు**

దాదాపు 19 ఏళ్ల కిందట బాలాసాహెబ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన నుంచి బయటకువచ్చిన రాజ్ ఠాక్రే 2006 మార్చి తొమ్మిదో తేదీన ఎమ్మెన్నెస్ పార్టీని స్థాపించారు. ఆ తరువాత 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి తమ పార్టీ తరపున అభ్యర్థులను బరిలోకి దింపారు. వీరిలో ఏకంగా 13 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని ప్రశంసలు అందుకున్నారు. ఆ సమయంలో ఎమ్మెన్నెస్‌కు 5.71 శాతం ఓట్లు పోలయ్యాయి. కానీ తరచూ పరాయిప్రాంతం వారిని ముఖ్యంగా ఉత్తరభారతీయులను లక్ష్యంగా చేసుకుని పదేపదే విమర్శించడంతో పార్టీ ప్రాబల్యం క్రమేపీ తగ్గుతూ వచ్చింది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కరంటే ఒక్కరే గెలవగా మొత్తంమీద 3.15 శాతం ఓట్లు పోలయ్యాయి. ఆ తరువాత 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. కేవలం 2.25 శాతం ఓట్లు పోలైనప్పటికీ కల్యాణ్ నియోజక వర్గం నుంచి రాజు పాటిల్ ఒక్కరే గెలిచారు. అక్కడ నుంచి ఎమ్మెన్నెస్ గ్రాఫ్ క్రమేపీ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం తన పార్టీ ఉనికే ప్రమాదంలో పడిన సమయంలో ఎమ్మెన్నెస్ చీఫ్ రాజ్ ఠాక్రే.. ఉద్ధవ్ ను కలవడానికి సిద్ధమైనట్లు పలువురు విశ్లేషిస్తున్నారు.

# కేంద్రంలో ఏం జరుగుతోంది?

**న్యూఢిల్లీ :** ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నురంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక డోజ్ శాఖ అధిపతిగా వ్యవహరిస్తున్న టెక్ టైకూన్, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ భారత పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ టెస్లా బాస్ నుంచి ఈ ప్రకటన రావడం విశేషం. 'ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది. ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.



## కూతురి మామతో మహిళ పరార్

**లక్నో :** అలీగఢ్‌కు చెందిన మహిళ తన కూతురికి కాబోయే భర్తతో పరారైన ఘటన మరవకముందే, ఉత్తరప్రదేశ్‌లోని బదాయూలో దీనిని తలదన్నే ఘటన వెలుగులోకి వచ్చింది. మమత అనే 43 ఏళ్ల మహిళ తన కూతురి మామ శైలేంద్ర(46) అలియాస్ బిల్లుతో పరారైంది. వివరాల ప్రకారం.. మమత భర్త సునీల్ కుమార్ ట్రక్ డ్రైవర్‌గా పనిచేస్తూ నెలలో ఒకటి రెండుసార్లు మాత్రమే ఇంటికి వస్తుండేవాడు. ఈ మధ్యకాలంలో సునీల్ ఇంట్లో లేని సమయంలో మమత తరచుగా శైలేంద్రను ఇంటికి పిలిపించుకునేదని, అతడితో సంబంధం కొనసాగించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మూడు రోజులకోసారి శైలేంద్ర తమ ఇంటికి వచ్చేవాడని, దీంతో తాము రూమును మార్చుకోవాల్సి వచ్చేదని మమత కుమారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు వాళ్లిద్దరూ కలిసి టెంపోలో పారిపోయారని తెలిపాడు.తాను కుటుంబ పోషణ కోసం బయటే ఎక్కువ గడపాల్సి వచ్చేదని, క్రమం తప్పకుండా భార్య మమతకు డబ్బులు పంపుతుండేవాడినని, అయితే ఆమె మాత్రం శైలేంద్రతో అక్రమ సంబంధం పెట్టుకుందని ఆరోపించాడు. డబ్బు, బంగారంతో తీసుకొని అతనితో వెళ్లిపోయిందని వాపోయాడు. మహిళ పొరుగింటివారు కూడా సునీల్ ఎక్కువగా ఇంటికి వచ్చేవాడు కాదని, ఈ క్రమంలో శైలేంద్ర తరచూ మమత ఇంటికి వచ్చి వెళ్తూ ఉండేవాడని, బంధువు కావడంతో ఎవరూ అనుమానించలేదని తెలిపారు. ఈ ఘటనపై సునీల్ కుమార్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, 43 ఏళ్ల మమతకు నలుగురు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకమ్మాయికి 2022లో వివాహమైంది. ఈ క్రమంలో కుమార్తె మామ శైలేంద్ర తో సంబంధం పెంచుకున్న మమత అతడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు ఉండలేని స్థితికి చేరుకోవడంతో పరారైనట్టు తెలుస్తోంది.

## పుష్ప స్టెప్స్ వేసిన అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమార్తె హర్షితా కేజ్రీవాల్ వివాహం సంభవ్ జైన్‌తో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ సీనియర్ నేతలు, సన్నిహితులు హాజరయ్యారు. ఈ వేడుక సందర్భంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బాంగ్రా నృత్యంతో అలరించగా, కేజ్రీవాల్ తన భార్య సునీతాతో కలిసి 'పుష్ప 2' పాటకు స్టెప్పులు వేశారు. 'పుష్ప 2' పాటకు కేజ్రీవాల్ స్టెప్పులు వేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.అయితే ఢిల్లీలోని ఓ హోటల్‌లో హర్షిత-సంభవ్ వివాహ వేడుక జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ తన సతీమణి సునీతతో కలిసి డ్యాన్స్ చేశారు. హీరో అల్లు అర్జున్-రష్మిక మందన నటించిన బ్లాక్‌బాస్టర్ మూవీ 'పుష్ప-2'సినిమాలోని 'సూసేకీ'అనే హిందీ వెర్షన్ పాటకు కేజ్రీవాల్ దంపతులు స్టెప్పులు వేశారు. వీరే కాకుండా ఈ వేడుకలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా డ్యాన్స్‌లు చేశారు. వీరిద్దరి డన్యాన్స్‌లకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

## ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం



**ఇటలీ :** ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారి జైల్లో ఖైదీలకు 'ఏకాంత గదుల'ను అందుబాటులోకి తెచ్చింది. ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అతని పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది. వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను ఆదేశించింది. యూరోపియన్ దేశాల్లో చాలా వరకూ ఖైదీల కోసం ఏకాంత గదులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది.కోర్టు తీర్పుతో ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖ గత వారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఖైదీలను తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు అనుమతించాలని పేర్కొంది. అంతేకాదు, సదరు గదిలో మంచం, టాయిలెట్ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఖైదీలు తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలని పేర్కొంది.ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేల కంటే ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే పెరిగిపోయాయి. అందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైదీల మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో శుక్రవారం నుంచి ఖైదీల కోసం మొట్టమొదటి 'సెక్స్ రూమ్' ప్రారంభమైంది. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఓ ఖైదీని అధికారులుఏ 'సెక్స్ రూమ్'కు అనుమతించారు. కాగా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ లాంటి యూరప్ దేశాల్లో ఖైదీల కోసం జైల్లలో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.

## మే 2న కేదార్‌నాథ్, మే 4న బద్రీనాథ్ ఆలయాలు ఓపెన్



జ్యోతిర్లింగ క్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని మే2వ తేదీన ఓపెన్ చేయనున్నారు. ఈ విషయాన్ని బద్రీనాథ్ - కేదార్‌నాథ్ ఆలయ కమిటీ వెల్లడించింది. చార్‌ధామ్ యాత్ర లో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను మే 2 ఉదయం తెరవనున్నట్లు వెల్లడించారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని మే 4 నుంచి భక్తుల కోసం తెరవనున్నట్లు వెల్లడించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలు కూడా ఉన్నాయి. చార్‌ధామ్ యాత్రలో ఈ దేవాలయాలు సందర్శన భాగంగా ఉంటాయి. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించి పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాలను మూసివేస్తారు. ఆ సమయంలో ఆలయాలు మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటాయి. తిరిగి వేసవిలో ఈ ఆలయాల తలుపులు తెరుస్తారు. ఇక చార్‌ధామ్ యాత్ర ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. భక్తులు యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను సందర్శిస్తారు. ఈ యాత్ర నేపథ్యంలో గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఈ నెల 30 నుంచి తెరవనున్నారు.

# తెలంగాణలో డ్రైపోర్ట్

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు

**జపాన్ సంస్థలతో ఎంవోయూ**

తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగాల కల్పన కోసం 2 సంస్థలతో ఇక్కడి ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. జపాన్‌లోని టీఈఆర్ఎన్, రాజ్ గ్రూప్ ఏజెన్సీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో టామ్‌కామ్ ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం వచ్చే రెండేళ్లలో జపాన్‌లోని హెల్త్‌కేర్, ఇంజినీరింగ్, ఆతిథ్య, నిర్మాణరంగాల్లో 500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.

జపాన్‌లో అదరగొట్టిన రేవంత్

జపాన్ పర్యటనలో భాగంగా తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమానికి.. ముఖ్య అతిథిగా హాజరై సీఎం మాట్లాడారు. తెలంగాణ ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించిందన్నారు. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ అభివృద్ధి చేసుకుందామని సీఎం అన్నారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుపడుతోందని మరోసారి ఫైరయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గుజరాత్‌లో మోడీ సబర్మతి రివర్ ఫ్రంట్ కట్టుకుండు.. ప్రయాగరాజ్‌లో గంగానది ఒడ్డున రివర్ ఫ్రంట్ ఉంది.. మరి తెలంగాణలో మూసీ ప్రక్షాళన కావొద్దా?



అని ప్రశ్నించారు. నీరు మన సంస్కృతి, అభివృద్ధికి ప్రతీక అన్నారు సీఎం.నాలాల ఆక్రమణలు తొలగించొద్దా? చెరువు మధ్యలో నిర్మాణాలు కూల్చకుంటే.. రేపు ప్రకృతి క్షమిస్తుందా? అని ప్రశ్నించారు. మూసీ అభివృద్ధికి అడ్డుపడేదే ఃఖీూ-ఃఏఖ అన్నారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలని సీఎం అన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ ఆర్ ఆర్ రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం అని పేర్కొన్నారు. తెలంగాణ అభివద్ధికి అందరి సహకారం అవసరం అని సీఎం వెల్లడించారుకాగా.. టోక్యోలో సీఎం టూర్ ముగిసింది. పర్యటనలో భాగంగా.. టోక్యోలో పలు కంపెనీలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. భారీ పెట్టుబడులు ఆకర్షించేలా సీఎం పర్యటన కంటిన్యూ అవుతోంది. సాంకేతిక సహకారంపై వరుస చర్చలు, సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్నారు రేవంత్ రెడ్డి. ఇవాళ మౌంట్ ఫుజి, అరకురయామా పార్క్‌లను సందర్శించి, ఓసాకాకు బయల్దేరుతారు. రేపు కిటాక్యూషు మేయర్‌తో సమావేశమవుతారు.జపాన్‌లో సీఎం రేవంత్ మరో రెండు కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఎన్టీటీ డేటా, నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా ముందుకొచ్చాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు 10 వేల 500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ఓూజ కుదుర్చుకున్నాయి. మరోవైపు రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందుకొచ్చింది. 562 కోట్ల రూపాయల పెట్టుబడికి ఒప్పందం కుదిరింది. దీంతో తెలంగాణలో ఖఅఎ సర్జ్ అరెస్టర్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుంది.టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ ప్రతినిధులు ఈ ఒప్పందంలో పాల్గొన్నారు. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం అందుబాటులోకి రానుంది. 25,000 ఉఖజలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపు దిద్దుకుంటుంది.500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది.

# ప్రాంతీయ భాషల్లో ఇంజనీరింగ్...

**హైదరాబాద్ :** గతంలో ఎంబీబీఎస్ పాఠ్యపుస్తకాలు, మెడికల్ విద్యను ప్రాంతీయ భాషల్లో ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఇంజినీరింగ్ విద్యలోనూ పలు మార్పులు చేసేందుకు కసరత్తు చేస్తుంది. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందించడానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) చర్యలు చేపడుతోంది. స్థానిక భాషల్లో ఇంజినీరింగ్ పాఠ్య పుస్తకాలను అందించడానికి కసరత్తు చేస్తోంది. వివిధ విభాగాల్లో ఇప్పటికే కార్యచరణ ప్రారంభించారు కూడా. తద్వారా ప్రాథమిక, హైస్కూల్ విద్యను మాతృభాషలో చదువుకుని ఇంజినీరింగ్‌లో ఆంగ్లమాధ్యమంతో ఇబ్బందులు పడుతున్న వారు స్థానిక భాషలోనే చదువుకుని అర్థం చేసుకునేందుకు వీలుకల్పిపస్తోందని ఓ ఇంటర్వ్యూలో ంఎఱఇ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం తెలిపారు. మొదటి, రెండవ సంవత్సరం ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించిన దాదాపు 600 పాఠ్యపుస్తకాలను ఇప్పటికే 12 ప్రాంతీయ భాషలలో తయారు చేసి అప్‌లోడ్ చేశామని చెప్పారు. వీటిలో హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మూడవ, నాల్గవ సంవత్సరం పాఠ్యపుస్తకాలు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.2026 డిసెంబర్ నాటికి 12 భారతీయ భాషల్లో పూర్తి స్థాయిలో ఇంజినీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సుల్లో పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. దీంతో త్వరలోనే హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ.. మొత్తం 12 ప్రాంతీయ భాషల్లో బోధనకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పటికే మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించిన పుస్తకాల రూపకల్పనలో నిమగ్నమయింది. సాంకేతిక విద్యా వ్యవస్థలో భాషా అవరోధాన్ని నివారించడానికి ఏఐసీటీఈ గతంలోనే ప్రాంతీయ భాషలో ఇంజినీరింగ్ విద్యను ప్రవేశపెట్టింది. దేశ వ్యాప్తంగా 18 ఇంజినీరింగ్ కళాశాలల్లో బీటెక్ ప్రోగ్రామ్ కోసం 11 ప్రాంతీయ భాషల్లో 1140 సీట్లను ఏఐసీటీఈ ఆమోదించింది. తొలి ఏడాది 2021?22లో కేవలం 233 సీట్లు, ఆ తర్వాత ఏడాది 2022?23లో 683 సీట్లు, 2023 24లో 928 సీట్లలో విద్యార్థులు చేరారు.ఇంజినీరింగ్‌లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ వంటి కోర్సుల్లో ప్రాంతీయ భాషల్లో పాఠ్య పుస్తకాలను ఏఐసీటీఈ రూపొందిస్తోంది. ఈ పుస్తకాలను స్థానిక భాషల్లో వేగంగా తర్జుమా చేసేందుకు కృత్రిమమేధ సాయాన్ని తీసుకుంటోంది. దాదాపు 80 శాతం కచ్చితత్వంతో 10 నిమిషాల్లో పుస్తకాన్ని తర్జుమా చేస్తోంది. మిగిలిన 20 శాతం తప్పొప్పులను నిపుణులు సరిదిద్దుతున్నారు. భారత రాజ్యాంగంలో 22 గుర్తింపు పొందిన భాషలు ఉన్నప్పటికీ, నిధుల పరిమితుల కారణంగా ప్రస్తుత దృష్టి 12 ప్రధాన భాషల్లో మాత్రమే అనువదిస్తోంది. అయితే ఈ చొరవ తప్పనిసరి కాదని, వారి మాతృభాషలో చదువుకోవడంలో మరింత సౌకర్యంగా ఉన్న విద్యార్థులకు ఇది ఒక ఆప్షన్ మాత్రమేనని సీతారాం అంటున్నారు. కెనడా, స్విట్జర్లాండ్ దేశాలు ఫ్రెంచి, జర్మన్ వంటి స్థానిక భాషల్లో ఉన్నత విద్యను అందిస్తున్నాయని, ఇదే బాటలో రష్యా, చైనా, జపాన్ కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రయత్నం గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను మరింత అందుబాటులోకి తేవడానికి దోహదం చేస్తుందని ంఎఱఇ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం వివరించారు.

## భాగ్యనగరంలో భారీగా పెరిగిన కాస్ట్ ఆఫ్ లివింగ్

# కనీసం రూ.30 వేలు

**హైదరాబాద్ :** ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్యా కోసం చాలామంది విద్యార్థులు పట్టణాలకు లేదా నగరాలకు వెళుతూ ఉంటారు. పట్టణాల్లో చదువు పూర్తి చేసుకున్న వారు ఉపాధి కోసం నగరాలకు వెళుతూ ఉంటారు. తెలంగాణలో ఏ మూలనో ఉన్న వారు సైతం హైదరాబాదులో జీవించాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. ఎందుకంటే హైదరాబాదులో ఏదో ఒక పని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చని.. అలాగే డబ్బు బాగా సంపాదించవచ్చని అనుకుంటారు. అయితే ప్రస్తుత కాలంలో జీతాలతో పాటు.. ఖర్చులు కూడా బాగానే పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి అద్దె విషయంలో తడిసి మోపెడ అవుతుందని ఇక్కడకి వలస వచ్చిన వారు చెబుతున్నారు. వచ్చే జీవితంలో సగం వరకు ఇంటి అద్దె చెల్లించడానికి సరిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఇన్ఫో మెన్స్ ఆన్లైన్ మీడియా స్టార్ టాప్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ ఓ సర్వే నిర్వహించింది. హైదరాబాదులో లివింగ్ కాస్ట్ ఎలా ఉంది? అనే దానిపై రీసెర్చ్ చేసి వివరాలను బయటపెట్టింది. ఈ పరిశోధనలో భాగంగా మొత్తం దేశవ్యాప్తంగా 10 ప్రధాన నగరాలను ఎంచుకుంది. ఇందులో ముంబై రూము 35, 887 తో మొదటి స్థానంలో ఉండగా.. జైపూర్ 27,813 తో చివరి స్థానంలో నిలిచింది. హైదరాబాదు ఆరవ స్థానంలో నిలిచింది.హైదరాబాదులో జీవించాలంటే నెలకు కనీసం 30 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇందులో ప్రధానంగా అద్దె ఇంటికి రూ.8, 000 చెల్లించాల్సిందే. ఇది కూడా సింగిల్ రూమ్ మాత్రమే. కాస్త ఫ్లెక్సిబుల్ రూమ్ కావాలంటే కనీసం రూపం 15 వేల వరకు అవుతుంది. ఇక కిరాణా ఖర్చులు, రవాణా ఖర్చులు, నిత్యవసరాలు, అదనపు ఖర్చులు కలిపి మొత్తం 31,000




అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇక పిల్లల స్కూల్ ఫీజులు తోపాటు వైద్య ఖర్చులు అదనంగా భరించాల్సి వస్తుంది. ప్రస్తుతం సామాన్యులు వీటితోనే సతమతమవుతున్నారు. సినిమా లేదా ఇతర వ్యసనాలు ఉంటే మాత్రం ఈ ఖర్చుల్లో కొన్ని మాయం అవుతుంటాయి. ఎందుకంటే ఫ్యామిలీతో కలిసి సినిమాకు వెళ్లాలంటే కనీసం రూ.1500 వరకు అవుతుంది. సామాన్యులు నెలకు ఒక్కసారి సినిమాకు వెళ్లిన కనీసం రూ.2,000 వరకు చెల్లించాల్సిందే.ఇక పార్కులు లేదా ఫంక్షన్ల లాంటి కార్యక్రమాలకు మరింత ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అయితే కొందరు వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో అదనంగా అప్పులు చేయాల్సి వస్తుంది. ఇలా బ్యాంకు నుంచి కూడా రుణాలు తీసుకొని జీవితాన్ని గడుపుతున్నారు. అయితే మిగతా ప్రదేశాల్లో కంటే హైదరాబాదులో అన్ని ధరలు పెరిగిపోయాయి. దీంతో సగటు మానవుడు ఇక్కడ జీవించాలంటే కనీసం రూ. 50వేల ఆదాయం వస్తూ ఉండాలి. కానీ చాలామందికి ఆ పరిస్థితి లేదు. ఒకవేళ అంత జీతం వచ్చినా అదనపు అనారోగ్యాలు వచ్చే అవకాశాలు ఉంటున్నాయి. అయితే ఖర్చులను తగ్గించుకొని ప్రయత్నం చేస్తేనే ఆదాయం సరిపోయే అవకాశం ఉంటుందని కొందరు నిపుణులు తెలుపుతున్నారు.

## బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ సర్కార్ ప్రవేశ పెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్, పదేళ్లలో మోదీ తీసుకున్న అనాలోచన నిర్ణయాలన్నింటికీ మద్దతిచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదం. కవితని లిక్కర్ స్కాం నుంచి కాపాడడానికి బీజేపీ కి ఊడిగం చేసిది నిజం కాదా?, బీజేపీకి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారు.సంఖ్యా బలం లేని బీజేపీ మీ పార్టీ అండ చూసుకొని పోటీ చేస్తోంది. లోకల్ బాడీ ఎన్నికలో బీజేపీని గెలిపించేందుకే కేటీఆర్ తాపత్రయపడుతున్నారు' అని విమర్శించారు మహేష్ గౌడ్. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం నుంచి రక్షించడానికి బీజేపీకి బీఆర్ఎస్ ఊడిగం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు కేటీఆర్ తాపత్రయపడుతున్నారని విమర్శించారు. కవిత కోసం కేటీఆర్ బీజేపీకి కట్టుబానిసలా పనిచేస్తున్నారని అన్నారు. సంఖ్యాబలం లేని బీజేపీ... బీఆర్ఎస్ అండ చూసుకొని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని అన్నారు. పదేళ్లు దోచుకున్న బీఆర్ఎస్ దొంగల ముఠా, కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి సహకరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ బలహీనతలను ఆసరా చేసుకున్న బీజేపీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పాలకులు సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేశారని, దీంతో నిధులు ఇవ్వకపోయినా బీజేపీని ప్రశ్నించలేకపోయారని ఆరోపించారు. తద్వారా, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని అన్నారు. బీజేపీ ప్రవేశ పెట్టిన బిల్లులకు బీఆర్ఎస్ పదేళ్లు మద్దతు ఇచ్చిందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించడం వారి అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు.

## కూటి కోసం కోటి తిప్పలు..

-మొదటిపేజీ తరువాయి

రోజులుగా ఉపాధి హామీ పథకం కూలి పనికి వెళ్తున్నారు. ప్రభుత్వం గతంలో ఐదెకరాల సాగుభూమి ఇచ్చినప్పటికీ.. తలదాచుకునేందుకు ఇల్లు లేదని వాపోయాడు. పలుమార్లు ఇంటి కోసం ఎమ్మెల్యే, కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించినా.. ప్రయోజనం లేకుండా పోయిందన్నాడు. గతంలో గుస్సాడీ రాజుకు ఇచ్చిన గౌరవం మాదిరిగానే.. తనను గుర్తించి ఆదుకోవాలని, నెలనెల 'ఆసరా' పింఛను అందించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

**కూటి కోసం కోటి తిప్పలు..**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ డబుల్ బెడ్‌రూం కాలనీలో.. ఎక్బాల్‌పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాల వారు ప్రదర్శించిన గారడీ ఆకట్టుకుంది. ఎక్బాల్‌పూర్‌లో నక్కలోల్ల (బొందిలోల్ల) కుటుంబాలు కొన్నేళ్లుగా నివసిస్తున్నాయి. కొన్ని రోజులుగా ఖానాపూర్ పట్టణంలోని పలు కాలనీల్లో రాత్రి వేళ గారడీ ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నారు. కాగడాలు ప్రదర్శించడం, రైతు నాగలిని నోటితో ఆపుతూ చేసిన ప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకున్నాయి.

## ఎస్ఎల్బీసీలో డేంజర్ జోన్‌కు చేరిన సహాయక చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

ప్రమాదకరంగా మారాయి. అక్కడికి వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో చివరనా 45 మీటర్ల వద్ద డేంజర్ జోన్ అంటూ కంచే ఏర్పాటు చేసి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. డేంజర్ జోన్‌లో మిగిలిన ఆరుగురి మృతదేహాలు ఉంటాయని భావిస్తున్నారు. టన్నెల్ లోపల 13.730 కిలోమీటర్ల నుంచి 19.800 కిలోమీటర్ల వరకు కన్వేయర్ బెల్టును పునరుద్ధరించి లోపలి నుంచి మట్టి, బురద, టీబీయం మీషన్ కటింగ్ పరికరాలను బయటకు తరలించారు. డేంజర్ జోన్ ప్రదేశం నుంచి భారీగా పేరుకుపోయిన మట్టి, బురదను కన్వేయర్ బెల్టుద్వారా తరలిస్తున్నారు. ఆ ప్రదేశంలో ఇంకా కొద్దిపాటి బండరాళ్లు, మట్టి, స్టీల్ పరికరాలు ఉండడంతో వాటిని తొలగించారు. లోపలి ఊటనీరు భారీగా వస్తోంది. వస్తున్న నీటిని వస్తున్నట్లుగా భారీ సామర్థ్యంగల మోటర్ల ద్వారా బయటకు తరలించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. డేంజర్ జోన్ వరకు రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేయనున్నారు. డేంజర్ జోన్ ఆవతల పరిస్థితి ఏమిటనేది ప్రభుత్వ నిర్ణయం బట్టి ఉంటుంది. టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి శనివారం టన్నెల్ లోపలికి సహాయక చర్యలు పరిస్థితి గమనించారు.

**24న తదుపరి సహాయక చర్యలపై సమావేశం?**

టన్నెల్ లోపల సహాయక చర్యలు తుదిదశకు చేరుకోవడంతో మిగిలిన డేంజర్ జోన్ ప్రదేశంలో సహాయక చర్యలు ప్రారంభించేందుకు ఈ నెల 24న ఉన్నతాధికారులు, ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ సమావేశం అవుతున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో డేంజర్ ప్రదేశంలో తవ్వకాలు జరుపడమా? లేక బ్లాస్టింగ్ విధానమా? ప్రభుత్వ నిర్ణయం బట్టి తదుపరి సహాయక చర్యలు చేపట్టనున్నారు.

24న టెక్నికల్ కమిటీ, సహాయక చర్యలు కొనసాగిస్తున్న ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. అయితే ప్రమాదం జరిగిన ప్రదేశంలో పై నుంచి గుట్టను తొలగించడమా? అనేది అధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

## ఉదయం వక్కపూత... సాయంత్రం కుండపూత

**హైదరాబాద్ :** తెలంగాణ వాతావరణం చాలా వైవిధ్యంగా మారుతోంది. శుక్రవారం ఉదయం నుంచి సూర్యుడు నిప్పులు కురిపించాడు. సాయంత్రానికి వరుణుడు వచ్చి వడగళ్ల వానతో వాతావరణాన్ని చల్లబరిచాడు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం నగరాన్ని ముంచేసింది. చాలా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఆఫీస్‌ల నుంచి వచ్చే టైం కావడంతో జనం ఇబ్బంది పడ్డారు. హైదరాబాద్‌లోని మాదాపూర్, జూబ్లిహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఫిలింనగర్, గచ్చిబౌలి, అత్తాపూర్, నార్సింగి, కోకాపేట్, కోఠి, నాంపల్లి, అబిడ్స్ ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, రాజేంద్రనగర్, అంబర్‌పేట్, ఉప్పల్, సికింద్రాబాద్, కాచిగూడ, నారాయణగూడ, చిక్కడపల్లి, హయత్‌నగర్ వర్షం కుమ్మేసింది. దాదాపు హైదరాబాద్ వ్యాప్తంగా అరగంటపాటు వర్షం కురిసింది. ఈ వర్షంతో మహానగరం అతలాకుతలమైపోయింది. ఉరుములు మెరుపులు, ఈదురుగాలు?లతో కూడిన వర్షం వణికించింది. బస్సులు, కార్లు, వాహనాలు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. చెట్లు పడటంతో మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు చేరింది. వర్షం జోరుగా పడటంతో అధికారులు చేపట్టే సహాయక చర్యలకు కూడా త్వరగా పూర్తి కాలేదు. వర్షం తగ్గిన తర్వాత పనులు పూర్తి చేశారు. హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణలో చాలా జిల్లాల్లో జోరువానలు కురిశాయి. సిద్దిపేట, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వడగళ్లవాన ప్రజలను భయపెట్టింది. ఈ అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. గత నెల రోజు నుంచి రోజూ ఏదో ప్రాంతంలో కురుస్తున్న వడగళ్ల వాన పంటలకు నష్టాన్ని కలిగిస్తోంది. మహారాష్ట్ర నుంచి అంతర్గత కర్ణాటక, రాయలసీయ, తమిళనాడు మీదుగా గల్ఫ్ మన్నార్ వరకు ఏర్పడిన ద్రోణి ఈ వాతావరణానికి కారణమవుతోంది. మరో మూడు రోజులు తెలంగాణలో ఇలాంటి పరిస్థితే ఉంటుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండులు ఠారెత్తిస్తాయి. సాయంత్రానికి ఉరుములు మెరుపులు, పిడుగులు, వడగళ్ల వాన దంచి కొట్టబోతోంది. అందుకే మూడు రోజుల పాటు పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ అలర్ట్ జారీ చేసింది. ఆదివారం ఉదయం వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలు: నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

# ప్రజలకు మంచినీటిని అందించేందుకు బీజేపీ తరపున పోరాడుతాం







**ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం..**
**చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలి..**
**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజు భూపాల్ గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు**

**రాజేంద్రనగర్,ఏప్రిల్19(సూర్యరేఖ)**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు మంచినీటిని చేరువ చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే చేసిందేమీ లేదని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజు భూపాల్ గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు ఎద్దేవా చేశారు.ప్రజలకు మంచినీటి సమస్యలు పరిష్కరించేలా తాము అండగా నిలుస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ రాజేంద్రనగర్ డివిజన్లో పూర్తిగా వేసవి కాలం రాక ముందే మంచినీటి కోసం ప్రజలు లో-ప్రెషర్ కారణంగా మంచినీరు లేక రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లోని ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రజా సమస్యను వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం సర్కిల్ వాటర్ ఆఫీస్ ముందు అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజ భూపాల్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇన్చార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చేతకాని ప్రభుత్వం,అసమర్ధ ప్రభుత్వం,పాపపు కాంగ్రెస్ ప్రభుత్వంలో నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చూస్తే నిజంగా చాలా బాధాకరమైన విషయమని కనీసం ప్రజలకు త్రాగడానికి మంచినీరు లేక అనేక ప్రాంతాలలో ప్రజల సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని సంబంధించిన అత్తాపూర్ ప్రాంతం మైలార్ దేవ్ పల్లి రాజేంద్రనగర్ బండ్లగూడ మున్సిపాలిటీ,నార్సింగ్ మున్సిపాలిటీ అనేక ప్రాంతంలో మంచినీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని,కూలి నాలి చేసుకునే ప్రజలకు సరైన సమయంలో నీరు వదలక భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ,చిన్న చిన్న మరమత్తు పనులు కూడా చేయలేని పరిస్థితిలో జలమండలి అధికారులు ఉన్నారని నిధులు లేవని చెప్పడం సిగ్గుచేటని అన్నారు.రాజేంద్రనగర్ లో భూములు అమ్మి ఆదాయం తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం నియోజకవర్గం ప్రజలకు సరైన నీరు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏం చేస్తున్నారని,సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ప్రజలను మోసం చేస్తూ కనీసం ప్రజలకు సరైన త్రాగునీరు అందించని ఈ ఎమ్మెల్యే మనకెందుకు అని వారు మండిపడ్డారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధిని ఏనాడో మర్చిపోయిన ఆయన కేవలం తన సొంత అభివృద్ధికి పరిమితమయ్యారన్నారు. రాజేంద్రనగర్ మీదుగానే నగరానికి నీటి సరఫరా జరుగుతోందని అలాంటి రాజేంద్రనగర్ కు నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజల సమస్యలు పట్టవని కేవలం కమిషన్ల కోసం మాత్రమే పనిచేస్తున్నారని పేర్కొన్నారు.నగరాన్ని సౌత్ సియోల్,డల్లాస్ నగరంగా తీద్దాం అని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. కేవలం మాటలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించకపోతే బీజేపీ తరపున మరింత ధృఢంగా పోరాడుతామన్నారు.లైన్ మెన్లు ఒక్కోచోట ఒక్కో టైం లో సరఫరాను విడుస్తూ ధనవంతులు ఉన్న చోట ఎక్కువ సమయాన్ని పేద ప్రజలకు తక్కువ సమయాన్ని సరఫరా చేస్తున్నారని తెలిపారు.లైన్ మిల్ల బదిలీలు కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,టీ.అంజన్ కుమార్ కొమురయ్య, కార్పొరేటర్ మొంద్ర సంగీత,కోరని సదానంద్ భీమార్జున్ రెడ్డి,మహాలింగం గౌడ్ బొక్కబాల్ రెడ్డి,ఎస్.విజయ్ కుమార్,కాడేం సుధాకర్,జోగి రవి,రాచూరి రాజశేఖర్,సోల్కర్ రెడ్డి ఎన్.జగన్ డి.లక్ష్మీనారాయణ,అడికె రాజు సత్యనారాయణ జీ.బాబురావు,అడికె జనార్ధన్ సులిగె వెంకటేష్ కిరణ్ చారి,నాగేష్ యాదవ్,హరి కిషన్ జి,రవి కాంత్ రెడ్డి,ఎస్ విటల్,బండారి బాలకృష్ణ చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి,బిక్షపతి యాదవ్,సందీప్ ముదిరాజ్ వల్లూరి శ్రీనివాస్,కోరని క్రాంతి,వినయ్ రెడ్డి రాహుల్ రెడ్డి,రావుల భాస్కర్,మురళీధర్ రెడ్డి,మన్మోహన్ రెడ్డి, లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి,పాండు యాదవ్,బొమ్మరాజు నరసింహ,మధుసూదన్ రెడ్డి,నర్సిరెడ్డి,రాకేష్ గౌడ్,పద్మావతి,ఉమా అల్లాల అనురాధ,ఎడ్లకాడి రవి తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి

ఆయన ప్రజ్ఞ అసామాన్యం. కృషి అనితర సాధ్యం. తెలుగు రచయితగా, తెలుగు సినిమా ఆర్ట్ డైరక్టరుగా, సంపాదకుడుగా, చిత్రలేఖనోపాధ్యాయుడుగా ఏ పని చేసినా అంకిత భావంతో, చిత్తశుద్ధితో, లక్ష్యంతో చేసేవారు. పగటి వేషాలు వేసినా, చిత్రాలను గీసినా, గేయాలు రాసినా, సంపాద కత్వం వహించినా, ప్రసంగాలు చేసినా, విద్యార్థులకు శిక్షణలు ఇచ్చినా, వారిలో సృజనాత్మకత పెంపొందించే కృషి సల్పినా పనిలో లీనమై చేసేవారు. తాతా రమేశ్ బాబు(1960 జనవరి 15 - 2017 ఏప్రిల్ 20) గుంటూరు జిల్లా భట్టిప్రోలు గ్రామంలో 1960 జనవరి 15 వ తేదీన బసవలింగం, బోలెం లక్ష్మీనరసమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం అంతా కృష్ణా జిల్లా లోనే గడచింది. ఉయ్యూరు, కైకలూరు, మొవ్వ, అవనిగడ్డ లలో తొమ్మిదవ తరగతి వరకూ చదువుకున్నారు. పదవ తరగతి మచిలీపట్టణం జైహింద్ హైస్కూల్ లోనూ, ఇంటర్మీడియట్, డిగ్రీలను ఆంధ్ర జాతీయ కళాశాల లోనూ చదువుకున్నారు. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో వుండగా మద్రాసు సినీ పరిశ్రమకు అసిస్టెంట్ ఆర్ట్ డైరెక్టర్‌గా వెళ్ళవలసి వచ్చింది. అందువల్ల డిగ్రీ పూర్తి చేయలేక పోయారు. ఆయనకు చిన్ననాటి నుండి లలిత కళలు అన్నా, ఆటలు అన్నా చాలా ఇష్టం. అయిదారు తరగతుల్లో ఉన్నప్పుడు ఆయన ఈ బాలగేయం రాశారు. ఆ సమయంలోనే “బాల జ్యోతి”లో ఆయన గేయాలు కొన్ని అచ్చయ్యాయి. ఆ వయసులోనే బొమ్మలంటే చాలా ఇష్టం కలిగింది. వేద్దామంటే ఇంట్లో కుంచెల్లాంటివి ఏమీ ఉండేవి కావు. ఓ కర్రతో బొమ్మలు గీసేవారు. అలా చిత్రకళపై పట్టు పెంచుకున్నా ఇప్పటి వరకూ ఆధునిక పద చిత్రాలు, సూక్ష్మచిత్రాలు, ‘అభినందన సందేశాల చిత్రాలు... అన్నీ కలిపి లక్షల్లో గీశారు. ఆయన పదవ తరగతి నుంచే గేయాలు రాయటం, నాటకాలు వేయటం మొదలు పెట్టారు. ఆయన రచనలు చాలా దిన, వార పత్రికలలో ప్రచురించ బడేవి. ప్రచురింపబడిన ఆయన పుస్తకాలు, అణువు పగిలింది (కవిత్వం), పిడికిలి (దీర్ఘ కవిత), తాతా రమేశ్ బాబు కథలు, విప్లవ రుతువు (కవిత్వం), తొలిగీతలు, దిద్దు బాటు (బొమ్మలాట), తయారు చేద్దాం (క్రాఫ్ట్ వర్క్), అసలు నిజాం (బొమ్మలాట), నాన్నో పులి (బొమ్మలాట), బొమ్మలాట (బొమ్మలు తయారు చేసి ఆడించటం), శుభాకాంక్షలు (అభినందన పత్రాలు), లయ (ఆకాశవాణి సమీక్షలు), నా దేశం (దీర్ఘ కవిత), తాతా రమేశ్ బాబు చిత్రకళ, బాలబంధు బివి జీవిత చరిత్ర. 2005వ సంవత్సరంలో మచిలీ పట్టణం నుండి వెలువడిన ‘జనప్రభ’ సాహిత్యమాస పత్రికకు ఆయన సంపాదకుడిగా వ్యవహ రించారు. 2006వ సంవత్సరంలో జాతీయ తెలుగు రచయితల మహాసభలకు ముఖ్య కార్యకర్తగా సేవలను అందించటమే కాక, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ స్వర్ణోత్సవాల నేపథ్యంలో యాభై ఏళ్ళ తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య వికాసాల సమీక్షగా వెలువడిన నూట పన్నెండు వ్యాసాల సంకల నం ‘తెలుగు పసిడి’ గ్రంథానికి ఉప సంపాదకునిగా ఉన్నారు. అలాగే 2007 సంవత్సరంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో ముఖ్య కార్యకర్తగా సేవలను అందించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో వివిధ రంగాలలో తెలుగువారి అరవై ఏళ్ళ ప్రగతి సమీక్షగా వెలువడిన 213 వ్యాసాల సంకలనం ‘వజ్ర భారతి ‘ ఉద్గ్రంధానికి సంపాదక వర్గంలో ఉన్నారు. చిన్నప్పటి నుంచే ఆయనకు నాటకాలంటే ఇష్టం. నటన మీద ఇష్టంతో టీవీ ధారావాహికలు, చలనచిత్రాల్లో నటిస్తున్నా ఆయనకు నాటకాలతో అనుబంధం వల్లే జానపద కళల మీద ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా ‘పగటి వేషాలు’ అంటే చాలా ఇష్టం. పగటి వేషమంటే పగలు ధరించే మారురూపం. అర్జునుడు బృహన్నలగా, వేంకటేశ్వరుడు ఎరుకల సానిగా మారురూపాలు ధరించి ప్రశంసా పాత్రులు అయినారు. చదువురాని ‘గొల్లబోయ’. ‘వితంతువు’ తదితర వేషాలు సామాజిక చైతన్యాన్ని రగిల్చాయి. ఆయన రంగస్థలం మీద “ఫలించని వంచన” నాటికలో కథానాయికగా, “ఏక్ దిన్ కా సుల్తాన్”లో మీసాల వెంకటరత్నంగా “మనుష లొస్తున్నారు జాగ్రత్త”లో రెడ్డి గా, “క్రాంతి”లో రామారావుగా, “ది ఇన్సిడెంట్”లో బ్రాహ్మణుడుగా, “తాకట్టు”లో జ్ఞానేశ్‌గా, “కీర్తిశేషులు” నాటకంలో మురారిగా, ఆకాశవాణి, విజయవాడ కేంద్రంలో “రాంబాబు కాపరం”లో రాంబాబుగా, జాతీయ నాటకం నాదయోగిలో రామ రాయుడిగా , “అపూర్వ నరకం”లో తమిళ అయ్యరుగా, హైదరాబాద్ దూరదర్శన్‌లో “మొదటికే మోసం” బొమ్మలాటలో పప్పెట్‌గా, “సంసారం సాగరం” మెగా సీరియల్‌లో మంత్రగాడుగా, మినీ మూవీలో గంగిరెడ్డిగా, లయ సీరియల్‌లో వెంకటరావుగా, అబ్బాయి ప్రేమలో పడ్డాడు చలన చిత్రంలో గుండు అనుచరుడుగా నటించారు.ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి తొలి రంగుల సినిమా బొమ్మలాటనూ వివిధ భారతిలో ఇవ్వటం, పగటి వేషాలు, సామాజిక ప్రయోజనం అనే అంశం మీద మూడు వారాల ధారావాహిక ప్రసంగాలు, గుడివాడ నాటక రంగం మీద మూడు వారాల ప్రసంగాలు ఇచ్చారు.గుడివాడ పురపాలక సంఘ అడుసుమిల్లి ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయునిగా 1985 నుండి పనిచేసి, సాంకేతిక విద్యలు నేర్పిస్తూ విద్యార్థులను ఉత్యాహ పరుస్తూ నూతన దృక్పథాన్ని ప్రేరేపించారు. ఇందుకు ఆయన తన సొంత డబ్బును సమకూర్చి, స్క్రీన్ ప్రింటింగ్, ఫోటో లామినేషన్, పెయింటింగ్స్, పప్పెటరీ విద్యను బోధిస్తూ, ఒక కొత్త పద్ధతిలో బొమ్మలు వేయడం ద్వారా పిల్లలకు డబ్బు సంపాదించే మార్గాన్ని నేర్పించారు. పిల్లలతో బొమ్మలను తయారు చేసి, పప్పెట్ షోలను ఇప్పించడం స్వీయధనంతో తాతా రమేష్ బాబు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ సంస్థ ఆర్థిక సమతా మండలి, శ్రీకాకుళంలో .కొన్ని వందల మంది బాలబాలికలకు, అంగన్వాడి కార్యకర్తలకు, నమూనాలు తయారు చేయటం, స్క్రీన్ ప్రింటింగ్, మొదలయిన అనేక కళలలో సృజనాత్మక శిక్షణ ఇచ్చారు. అయిదు లక్షలకు పైగా అభినందన పత్రాలు, సూక్ష్మ చిత్రాలు, నీటి తైల వర్ణ చిత్రాలు చిత్రించారు. తాతా రమేశ్ బాబు వివిధ సీరియళ్లలో నటించారు.ఆడది, సంసారం-సాగరం, లయ, ఎదురీత, గంగతో రాంబాలు, అడవిపూలు, శ్రావణ సమీరాలు, మూగ మనసులు, అమ్మనా కోడలా, ప్రియమైన శత్రువు, అగ్నిపూలు, ఆకాశమంత, జాబిలమ్మ, రాములమ్మ, పాపం పద్మనాభం, ఇద్దరు అమ్మాయిలు, రాణివాసం, మనసు-మమత, అలక నంద, ఇది ఒక ప్రేమకథ, రియల్ డిటెక్టివ్స్, తాళికట్టు శుభవేళ, ఆడువారి మాటలకు అర్థాలు వేరులే తదితరాలతో నటించారు.ఆయన రాంబాబు కాపురం, నాదయోగి (జాతీయ నాటకం), అపూర్వ నరకం, కూటి విద్య, యశోధర, వసతిగృహం తదితర ఆలిండియా రేడియో - విజయ వాడ స్టేషను నుండి నాటకాల్లో పాల్గొన్నారు.ఆకాశవాణి, దూరదర్శన్, ఇతర టీవీ కార్యక్రమాల్లో నటుడిగా, ప్రయోక్తగా, వక్తగా పాల్గొన్న బహుముఖీన ప్రతిభా విశేషాల్ని కలిగిన రమేశ్ బాబు అనేక సత్కారాలు, సన్మానాలూ పొందారు. చిత్రకళా సంసద్ రాష్ట్ర ఉత్తమ చిత్ర పురస్కారం, యునెస్కో క్లబ్ వారి అంతర్జాతీయ సాంస్కృతిక పురస్కారం,తిలక్ విశిష్ట సాహితీ పురస్కారం, శేషేంద్రశర్మ పురస్కారం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఆం.ప్ర సాంస్కృతిక మండలి కృజి పురస్కారం, ఆం.ప్ర అధికార భాషా సంఘం భాషా సేవా పురస్కారం, జానపద కళామిత్ర పురస్కారం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కారం, విశ్వకళా మహోత్సవ పురస్కారం, తదితరాలు కాక, ఆయనకు 2015 ఉగాది పురస్కారం చిత్రలేఖనం విభాగంలో లభించింది. తాతా రమేశ్ బాబు గుడివాడలోని తన స్వగృహంలో 2017, ఏప్రిల్ 20 న మరణించారు.

# సంపాదకీయం

## వ్యవసాయాన్ని ముంచనున్న సోలార్ ప్రాజెక్టులు!

విద్యుత్ లేని ఆధునిక సమాజాన్ని ఊహించలేము. నిత్య జీవితంలో విద్యుత్ వాడకం పెరుగుతున్నది. దానికి తగ్గట్టుగా ఉత్పత్తి పెరగాలి. శాస్త్ర విజ్ఞాన పరిశోధనల ఫలితంగా గాలి, సూర్యరశ్మి, అణుశక్తితో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 72 శాతం బొగ్గుతో తయారయ్యేది. ఇది చాలా ఖర్చుతో కూడుకోవడమే కాక, పర్యావరణాన్ని కూడా దెబ్బతీస్తుంది. అందుకే గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అందుకు ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఈ గ్రీన్ ఎనర్జీ పేరుతో వ్యవసాయాన్ని బలి పెట్టడాన్ని ప్రశ్నించాలి. గ్రామీణ వ్యవస్థను తీవ్రంగా ఛిద్రం చేసే ఈ సోలార్ ఉత్పత్తి రాష్ట్రాభివృద్ధికా? కార్పొరేట్ల కోసమా? తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అయ్యే గాలి, సూర్యరశ్మి విద్యుత్‌ను ప్రభుత్వం ఉత్పత్తి చేయకుండా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం మోడీ పాలనా కాలంలో భారీగా పెరిగింది. అదానీ, అంబానీ, టాటా, బిర్లా లాంటి అతి పెద్ద కార్పొరేట్ కంపెనీలు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోకి వచ్చి, కేంద్ర ప్రభుత్వ అండదండలతో రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి తమకు అనుకూలంగా విధానాలను అమలు చేయించుకునే స్థితికి చేరాయి. ఆంధ్ర రాష్ట్రాన్ని తమ ప్రయోగశాలగా మార్చుకున్నాయి. రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చాటున లక్షల ఎకరాల భూములను ఈ కంపెనీలు కొనడం లేదా లీజు పద్ధతుల్లో స్వాధీనం చేసుకుంటున్నాయి. వ్యవసాయాన్ని ముంచేందుకు ఈ సోలార్ కంపెనీలు సిద్ధమవుతున్నాయి. ప్రజల జీవితాలను ఛిద్రం చేసే కరువును కూడా ‘కొందరు’ ప్రేమిస్తారని చాలా సంవత్సరాల క్రితం ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్ చెప్పారు. కరువును అవకాశంగా తీసుకుని పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడే అధికారులు, పేదలకు ఇచ్చే బియ్యం అమ్ముకుని కార్లు, బంగ్లాలు కొనే రాజకీయ నాయకులు, కరువు పనుల పేరుతో చేయని పనులకు బిల్లులు పెట్టుకుని కొల్లగొట్టే కాంట్రాక్టర్లు కరువును ప్రేమిస్తారని ఆయన పరిశోధనాత్మకంగా విశ్లేషించారు. ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వాలు కరువును ప్రేమిస్తున్నాయి. కరువు నుండి ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నాయి. భూముల నుండి రైతులను ఖాళీ చేయిస్తున్నాయి. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సగటు వర్షపాతం తక్కువగా వుంటుంది. అందువల్ల వేడి ఎక్కువగా వుంటుంది. సంవత్సరంలో సుమారు 324 రోజులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఈ ప్రాంతంలో వుంది. ఇక్కడి పగటి వేడి, రాత్రి, పగలు వీచే గాలులు విండ్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అత్యంత అనుకూలంగా వున్నాయి. అందువల్ల సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి గత పది సంవత్సరాల్లో ఈ జిల్లాల్లో భారీగా పెరిగింది. అనంతపురం జిల్లాలో 2022-23 నాటికి డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) పరిధిలో 3,755.26 మెగావాట్ల సోలార్ విద్యుత్, 3,693.55 మెగావాట్ల గాలిమరల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్‌లో 89 శాతం అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే తయారవుతుంది. అనంతపురం జిల్లాలో 43 శాతం, కర్నూలు 28, కడప 18 శాతం సోలార్ ఉత్పత్తి అవుతుంది. నీటి పంపింగ్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఐదు హైడ్రో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను కూడా ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం జరిపిన అన్ని మంత్రివర్గ సమావేశాలు ఈ ప్రాంత భూములను సోలార్, విండ్ మిల్ కంపెనీలకు కేటాయించా యంటే కరువును వారు ఎంతగా ప్రేమిస్తున్నారో తెలుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్, గాలిమరల విద్యుత్ ప్రాజెక్టులు కాకుండా అదనంగా మరో 38 గిగావాట్ల విద్యుత్‌ను సోలార్ ద్వారా ఉత్పత్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఒక గిగావాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కావాలంటే 5 వేల ఎకరాలు కావాలి. అంటే 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి 1,90,000 ఎకరాలు భూమి కావాలి. ఇందుకోసం కర్నూలు జిల్లాలో 31,450 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 29,983, కర్నూలు జిల్లాలో 29,549, ప్రకాశం జిల్లాలో 9,630 ఎకరాలు మొత్తం 1,00,612 ఎకరాల సర్వే పూర్తి చేశారు. ఇందులో అదానీ కంపెనీకి 75,000 ఎకరాలు, అంబానీ కంపెనీకి 46,555 ఎకరాల భూమిని ఇవ్వనున్నారు. ఇది కాకుండా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో 10 వేలు, కళ్యాణదుర్గంలో 15 వేలు, పుట్టపర్తిలో 15 వేలు, రాప్తాడులో 5 వేల ఎకరాలు సేకరించనున్నారు. ఈ రకంగా భూములు సేకరించడాన్ని ప్రతిపక్షంలో వున్నప్పుడు విమర్శించిన తెలుగుదేశం ప్రస్తుతం అదే ఒప్పందాలను కొనసాగిస్తూ భూ సేకరణకు సిద్ధపడింది. సోలార్ కంపెనీలు ప్రారంభ రోజుల్లో భూములను కొనుగోలు చేసి విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేవారు. భూముల ధరలు పెరగడంతో పాటు కంపెనీలు కావాలనుకున్నంత భూమి ఒకే చోట సమీకరించుకోవడం కంపెనీలకు కష్టమైంది. దీంతో లీజు ఒప్పందాలు అని కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి కొత్త అవతారం ఎత్తాయి. రెవిన్యూ శాఖ మరియు ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి (న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా ప్రభుత్వం ఈ కంపెనీలకు సంపూర్ణంగా తోడ్పడుతున్నది. పంటలు పండకపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఇప్పటికే కరువు జిల్లాల రైతులు వ్యవసాయం మీద విశ్వాసాన్ని కోల్పోయారు. నిరాశ, నిస్పృహలతో ఈ సోలార్ కంపెనీలకు లీజుకు ఇవ్వడానికి పోటీలు పడుతున్నారు. రైతులకు సాగునీరు ఇచ్చే అవసరం, పంట నష్టపరిహారాలు ఇవ్వాల్సిన అవసరం, గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోతుంది. అందుకే పాలకులు వ్యవసాయ వినాశకరమైన ఈ విధానాన్ని పెంచిపోషిస్తున్నారు. ఎకరాకు రూ.30 వేలు లీజు, 30 సంవత్సరాల వరకు అని కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. అధికార పార్టీల ఎం.ఎల్.ఏ లు, ఎంపీలు, స్థానిక పలుకుబడి కలిగిన నాయకులు రైతులను మభ్యపెడుతూ భూములు లీజుకు ఇచ్చేటట్లు ఒప్పిస్తున్నారు. రైతుల్లో వున్న సందేహాలు తీర్చకుండానే పెద్ద రైతులు భూములు ఇచ్చారని చెబుతూ మానసిక ఒత్తిళ్ళను పెంచి ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ లీజు ఒప్పంద పత్రాలు ఇంగ్లీషులో వుండడమే కాక, కనీసం 20-30 పేజీలు వుంటున్నాయి. ఇందులో వారు ఏం రాసుకున్నారో రైతులకు తెలిసే అవకాశం తక్కువ. కంపెనీలు రైతులతో చేసుకుంటున్న ఈ ఒప్పందాల్లో ప్రభుత్వ బాధ్యత ఏమిటో స్పష్టంగా లేకపోవడం అనేక సందేహాలను కలిగిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచుతామని కంపెనీలు అంటున్నాయి. ఒకవేళ లీజు మొత్తం సకాలంలో ఇవ్వకపోయినా, పెంచకపోయినా కోర్టుకు వెళ్లవచ్చు అని ఈ పత్రాల్లో రాశారు. కంపెనీ కేంద్ర కార్యాలయం ఎక్కడ వుంటే ఆ ప్రాంత కోర్టులో కేసు వేసుకోవాలని ఇందులో వుంది. ఉదాహరణకు అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలంలో లీజు ఒప్పందం చేసుకున్న ‘అక్మే (ఎ.సి.ఎం.ఇ) ఉర్జా ఒన్’ అనే కంపెనీ కేంద్ర కార్యాలయం హర్యానాలోని గుర్గావ్‌లో వుంది. ఈ కంపెనీపై వివాదం వస్తే సాధారణ రైతు అక్కడికి వెళ్లి కేసు వేయాల్సి వుంటుంది. ఇది ఆచరణ సాధ్యమేనా? లీజుకు ఇచ్చిన రైతు ఆ భూమిని అమ్మినా లేదా వాటాలుగా పంచుకున్నా కొన్నవారు లేదా వాటాదారులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీలులేదు. కొత్త భూ యజమాని కూడా పాత ఒప్పందానికే కట్టుబడి వుండాలి. వందల మంది రైతుల నుండి తీసుకున్న వేల ఎకరాల భూమిని కంపెనీలు పూర్తిగా చదును చేస్తాయి. హద్దులు చెదిరిపోతాయి. 30 సంవత్సరాల తర్వాత ఎవరి భూమి ఎక్కడుందో గుర్తు పట్టడం అసాధ్యమవుతుంది. 30 సంవత్సరాలు భూమికి దూరమైన వ్యవసాయదారులు తిరిగి వ్యవసాయం చేయడం సాధ్యం కాదు. కావున తమ భూములను కంపెనీలకు అమ్మడం అనివార్యంగా మారుతుంది. ఈ రకంగా వెనుకబడిన జిల్లాల్లోని లక్షల ఎకరాల భూమి ఇలా కొన్ని కంపెనీల చేతుల్లోకి వెళ్ళి లక్షలాది రైతులు నిరాశ్రయులుగా మారతారు. గ్రామీణ వ్యవస్థ ధ్వంసం అవుతుంది. పైనుండి నీటిని యంత్రాల మీదకు వేగంగా పడేటట్టు చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం పాత పద్ధతి. కొత్త సాంకేతికతను ఉపయోగించి కింద నుండి పైకి నీటిని కొట్టేలా వేగంతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ఈ హైడ్రో విద్యుత్ ఉత్పత్తి పద్ధతి. దీని కోసం నీరు కావాలి. కరువు జిల్లాల్లో నీటి వనరులే తక్కువ. ఉన్న కొద్దిపాటి నీటి వనరుల నుండి హైడ్రో విద్యుత్ కంపెనీలకు నీటిని కేటాయిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిన వర్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లును రాష్ట్రంలో అమలు చేయాలి





**ఉప్పల్,ఏప్రిల్ 19 (సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిన వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లును రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతూ శనివారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ బిజెపి శ్రేణులు నిర్వహించారు. రామంతపూర్ శివాజీ విగ్రహం నుండి రామంతపూర్ మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో వేల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,లతో పాటు రాష్ట్ర కమిటీ నాయకులు,ఉప్పల్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు,వివిధ మోర్చాల డివిజన్, ల నాయకులు కాలనీవాసులు ముస్లిం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిన వర్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లును రాష్ట్రంలో అమలు చేస్తే ముస్లింలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. బిల్లులో రాష్ట్రంలో అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ముస్లింలకు అన్యాయం జరుగుతుందన్నారు. ముస్లింల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిందని పేర్కొన్నారు.

# స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలి

### ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలో కొనసాగిన డాక్యుమెంట్ రైటర్ల ఆందోళన..



**ఉప్పల్ ఏప్రిల్ 19(సూర్యరేఖ)** స్లాట్ బుకింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ రిజిస్టార్ ఆఫీసుల కార్యాలయాల వద్ద దస్తావేజు లేఖరులు బంద్ పాటిస్తున్నారు.శనివారం ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్స్ బంద్ పాటించారు.తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యకులు జన్వాల్ శ్రీనివాస్ కుమార్,ఉపాధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రామకృష్ణ గౌడ్,లు బంద్ కొనసాగుతున్న పలు ప్రాంతాలను సందర్శించి దస్తావేజు లేకరులకు సంఫీభావం తెలియజేశారు. దశబ్దాల కాలంగా ఉద్యోగాలు దొరక్క స్వయం ఉపాధిగా తాము డాక్యుమెంట్ ప్రిపరేషన్ సెంటర్ లు నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటే అది కూడా ఓర్వలేని ప్రభుత్వం ఈ స్లాట్ బుకింగ్ విధానం ద్వారా తమ బ్రతుకులు రోడ్డున పడేసేందుకు ప్రయత్నం చేస్తోందని వారు వాపోయారు.తాము స్వయం ఉపాధి పొందుతూ చదువుకున్న కొంతమంది యువకులను తమ ఆపీసుల్లో నియమించుకుని వారికి కూడా ఉపాధి కల్పిస్తున్నామని,ఒకవేళ స్లాట్ బుకింగ్ విధానం కనుక అమలైతే పనులు లేక రాష్టవ్యాప్తంగా లక్షల మంది బ్రతుకులు రోడ్డున పడతాయన్నారు.ఇప్పటికైనా తమ సేవలను గుర్తించి తమకు లైసెన్స్ ల ద్వారా గుర్తింపు ఇవ్వాలని వారు కోరారు.ప్రభుత్వం స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయకపోతే మేం బంద్ కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ బంద్ కార్యక్రమంలో ఉప్పల్ సీనియర్ దస్తావేజు లేఖరులు నాయకులు రంగ నందీశ్వర్ గౌడ్ మొత్కూరి అరవింద్ శర్మ,పూజల ప్రభాకర్ జగదీశ్ లాల్,నాయిని శ్రీకాంత్ రెడ్డి సుభాష్ సాయి, శేషు,బండారి కృష్ణ తదితరులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.

# క్వింటాల్ వరికి అదనంగా రూ.500 బోనస్





### పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి

**పరిగి,ఏప్రిల్ 19 (సూర్యరేఖ)** రైతులు కష్టపడి పండించిన వరి కోతకు రావడంతో వికారాబాద్ జిల్లా పరిగి మండలం చిగురాల్ పల్లి, మిట్టకోడూర్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాంరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా పరుశు రాం రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కాబట్టి ప్రభుత్వం ఏర్పడిన వెంబడే రైతులకు రైతు భరోసానిధులు,రుణమాఫీ నిధులు,మంజూరు చేసి రైతుల కళ్ళలో ఆనందం నింపామని తెలిపారు.భూమి లేని వ్యవసాయ కూలీలకు సైతం నిధులు విడుదల చేశామని అదేవిధంగా సన్న వారి క్వింటాల్ కి 500 బోనస్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.ఈసారి కూడా ప్రతి కింటాకు రూ.500 బోనస్ వేస్తామని దీంతో అన్ని గ్రామాల్లో వ్యవసాయ రైతు ఆనందంగా ఉన్నారని అన్నారు.ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యంతో కడుపు నింపుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. అదేవిధంగా చిగురాల్ పల్లి, మిట్టకోడూర్ గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి త్వరలో ఆ గ్రామాలలో పర్యటించి పూర్తయిన సిసి రోడ్లను ప్రారంభిస్తారని అవసరమైన చోట నూతనంగా వంతెన నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారుల కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలలో డిసిఎం ఎస్ అధికారి వెంకటయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్ కృష్ణ,చిగురాల్ పల్లి,మిట్ట కోడూర్ గ్రామ రైతులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..


### రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టండి.. పీసీసీ చీఫ్ మహేష్కుమార్‌గౌడ్



**ఉప్పల్,ఏప్రిల్ 19 (సూర్యరేఖ)**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజలకు సేవలంధిస్తున్నట్టుగా గుర్తు చేశారు.భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన జై భీం,జై బాపు,జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి శనివారం పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలను గురించి పరమేశ్వర్‌రెడ్డి పీసీసీ చీఫ్‌కు వివరించారు. సన్న బియ్యం పథకం అమలు,లబ్ధిదారుల ఇళ్లల్లో బోజనాలు,రాజ్యాంగ పరిరక్షణ ప్రదర్శనలు,తదితర వాటి గురించి చెప్పారు.దీంతో పరమేశ్వర్‌రెడ్డిని ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ అభినందించారు. ఇదే తరహాలో ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు.

## సావర్కర్ నగర్ సమస్యలను పరిష్కరిస్తా..

### నాచారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,ఏప్రిల్ 19 (సూర్యరేఖ)** సావర్కర్ నగర్ లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం తర్వాత రోడ్డు పూర్తిగా గుంతల మయమైందని కొత్త సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సావర్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ను శనివారం నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నాచారం చౌరస్తాపై ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల డ్రైనేజీ నీళ్లు సావర్కర్ నగర్ కు వస్తున్నాయని,ఈ సమస్య పరిష్కరించాలని కోరారు.కార్పొరేటర్ శాంతి సానుకూలంగా స్పందించి నెల లోపల పరిష్కరిస్తామని,సావర్కర్ నగర్ లో కొత్త సిమెంట్ రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి,ప్రధాన కార్యదర్శి రమేష్, లక్ష్మారెడ్డి,అర్జున్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు అంబేద్కర్ విగ్రహం బహుకరించిన బిజెపి నాయకురాలు నల్లుల సంగీత



**బెల్లంపల్లి,ఏప్రిల్ 19 (సూర్యరేఖ)** అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణం రాడగంబాల బస్తికి చెందిన ఇప్పా స్వామి వివాహని పురస్కరించుకొని నూతన వధువు వరులకు పట్టు వస్త్రాలుతో పాటు అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.అనంతరం అశోక్ నగర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన స్వాతి కుటుంబ సభ్యులకు 25 కేజీల రైస్ బాగ్, నిత్యవసర వస్తువులుతో పాటు అంబేద్కర్ చిత్రపటాని అందించారు. ఈ సందర్భంగా న్యాయవాది,బిజెపి నాయకురాలు నలుల సంగీత మాట్లాడుతూ...రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని,అయినా అడుగుజాడలో నడవాలన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తోటి వ్యక్తులకు సహాయం చేయడం ఎంతో సంతోషాన్ని కల చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమల,స్రవంతి పాల్గొన్నారు.

# ఉప్పల్ లో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ

**మానవాళి పాపప్రాయశ్చిత్తం యేసు సిలువ మరణము ద్వారానే..**
**రెవ గోన పిలిఫ్**




**ఉప్పల్,ఏప్రిల్19(సూర్యరేఖ)**గుడ్ ఫ్రైడే,ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని, ఉప్పల్ ప్రాంతంలోని అన్ని చర్చిల పాస్టర్లు ,క్రైస్తవ నాయకులు సమైక్యంగా కలిసి యేసుక్రీస్తు వారి సిలువ మరణము,పునరుత్థాన సందేశాలను ప్రకటించే ఒక సువార్త ర్యాలీ “రన్ ఫర్ జీసస్” నిర్వహించారు.ప్రపంచ శాంతికి,మానవుల పాపముల ప్రాయశ్చిత్తం కొరకు ప్రాణత్యాగం చేసి సిలువమరణం పొంది,తిరిగి మూడవ దినమున సమాధిని జయించి లేచిన యేసు క్రీస్తు ప్రభువును ప్రకటించడము ప్రతి క్రైస్తవ విశ్వాసి బాధ్యత అన్నారు.అలాంటి సువార్త ర్యాలీ ఉప్పల్ చర్చెస్ పాస్టర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్,ఆరాధన టివి పాల్ దేవప్రియం పుల్లా ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా జరిగే రన్ ఫర్ జీసస్ ఉప్పల్ బస్టాండ్ నుండి స్వరూప్ నగర్,బీరప్పగడ్డ,లిటిల్ ఫ్లవర్ ఉప్పల్ రింగ్ రోడ్ వరకు కొనసాగింది.యేసు సజీవుడు,ఆయన మృతినొంది తిరిగి లేచియున్నాడు.యేసు దేవుణ్ణి విశ్వసించి నిత్యరాజ్యం చేరండి..అంటూ నినాదాలు చేస్తూ,పాటలు పాడుతూ సుమారు 300 మందితో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చైర్మన్ గోన పిలిప్,సెక్రెటరీ అగ్రిప్ప రాజు,ప్రెసిడెంట్ వసంత కుమార్,దండు యాకోబు,రమేష్ పాల్, యోహాను, బాషపాక కుమార్, తేజోమయ,బిసికె దేవదానం జెరూషలేము మత్తయ్య,రాకేష్ జోస్పిన్ ఏనోషు ఎబ్బెజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ నల్ల పోచమ్మ ఆలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన





**ఆలయ నిర్మాణానికి మాట ఇచ్చా..నిర్మాణం పూర్తి చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా :**
**కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్**

**ఉప్పల్,ఏప్రిల్ 19 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని బీరప్పగడ్డ బొమ్మల బస్తీలో నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...ఎలక్షన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారంగా ఆలయ పునర్నిర్మాణ చేపట్టి మాట నిలబెట్టుకుంటానని అన్నారు. ఆలయాలు నిర్మించే అవకాశం అందరికీ దొరకదని,ఇది నాకు పూర్వజన్మ సుకృతం అని పునర్నిర్మాణంలో తమ పూర్తి సహకారం ఉంటదని ఆలయ నిర్మాణం అన్ని హంగులతో నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యంగా ఉండే విధంగా ఆలయ నిర్మాణం అయ్యేలా చూస్తానన్నారు. పునర్నిర్మాణ కార్యక్రమంలో అర్చకులు కన్నయ్య పంతులు ఉప్పల్ గ్రామ పుర ప్రముఖులు బొమ్మల శ్రీరాములు బొమ్మల సుధాకర్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ బింగి శ్రీనివాస్ రామాంజనేయులు మార్కా శీను గణేష్,శ్యామ్ బస్తివాసులు జంగయ్య కృష్ణ, శ్రవణ్ రవికుమార్ సురేష్ జగదీష్ బస్తీ మహిళలు నరసమ్మ హంసమ్మ జయమ్మ సమంత సత్యమ్మ, ఎల్లమ్మ ఇజ్జ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ఆశయ స్ఫూర్తితో ఉద్యమిద్దాం..కార్మిక,కర్షక రాజ్యాన్ని స్థాపిద్దాం


**ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,**
**జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**

**బెల్లంపల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐ(యు) పార్టీ అమరవీరుల స్తూపం వద్ద అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ నాలుగవ వర్ధంతిని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,లు కామ్రేడ్ మహమ్మద్ గౌస్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఎంతో ఉన్నత చదువులు చదివి,విద్యార్థి దశ నుండే వామపక్ష విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షించబడి,పార్టీలో చేరి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.సామాన్య కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారన్నారు.ఈ దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా సోషలిజం కమ్యూనిజం రావాలని,లాల్ జెండా నీల్ జెండా ఏకం కావాలని,చీలికలు పేలికలుగా ఉన్న ఎర్రజెండాలని ఏకం కావాలని,ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరాలని కాంక్షించిన వారన్నారు. ఎన్నో అలుపెరుగని మిలిటెంట్ పోరాటాలు చేస్తూ,ఎన్నో అక్రమ కేసులను, నిర్బంధాలను ఎదుర్కొంటూ,తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన మహా వ్యక్తి అన్నారు.ప్రజలకే తన జీవితాన్ని అంకితం చేసి పని చేసిన మహోన్నతమైన నాయకుడు కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అని కమ్యూనిస్టు మేధావి సైద్ధాంతికవేత్త,పోరాటాల వెలుగు,ప్రజల మనిషి గౌస్ అని,ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని వారు తెలిపారు. ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరని యావత్తు ప్రజానికం ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకుని ఆయన ఆశయాల బాటలో పయనించాలని పిలుపునిచ్చారు.అపుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని అన్నారు.




ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,సతీష్, రాజశేఖర్,ఆకాష్,వేణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ అందజేసిన పూర్వ విద్యార్థి



**నిజాంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థి జెల్ల శ్రీకాంత్ ఈ మధ్యనే ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నియామకం అయ్యారు.ప్రయోజకుడైన జెల్ల లక్ష్మి యాదగౌడ్,ల కుమారుడు జెల్ల శ్రీకాంత్,వారి తల్లిదండ్రుల తరపున పాఠశాలకు కంప్యూటర్ బహుకరించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి యాదగిరి,హాజరై పూర్వ విద్యార్థి శ్రీకాంత్ గౌడ్ సేవాగుణాన్ని కొనియాడారు.గతంలో రాంపూర్ ఉన్నత పాఠశాలకు ప్రింటర్ బహూకరించిన ప్రవీణ్ అభినందించారు. పాఠశాలకు అన్ని సౌకర్యాలు సమకూర్చే విషయంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు,యువత ముందుకు రావడం చాలా అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ ఇందిర,జెల్ల లక్ష్మణ్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ గౌస్,ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్,సుకన్య చంద్రకాంత్,కుమారస్వామి షాదుల్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం..




**నిజాంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంకు కృతజ్ఞతలు తెలుపుతూ నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి టపాకాయలు పేల్చి సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగల కొరకు అనునిత్యం పోరాడుతున్న మందకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ నాయ కులు జోగేలి రాజు,మల్లేశం, మేకల మల్లేశం,నర్సింలు,కుమార్ పౌలు వెంకటస్వామి మైసయ్య పవన్ కళ్యాణ్ రాజురవి ప్రశాంత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## చెరువు కట్టపై రోడ్డు మరమ్మత్తు పనులు..



**శివంపేట,ఏప్రిల్ 19 (సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామ ప్రజలకు,తండాలకు,మెదక్ జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి కావడంతో వందలాది వాహనాలు నిత్యం వస్తూ పోతుంటాయి.రద్దీగా ఉండే చెరువు కట్టపై గత సంవత్సరం కాలం నుంచి పెద్ద గుంతలు ఏర్పడి వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునారు.ఈ రోడ్డు వివిధ మండలంలోని వివిధ గ్రామలతో పాటు జిల్లా కేంద్రమైన మెదక్ కు ప్రధాన లింక్ రోడ్డు,ఈ రోడ్డుపై గుంతలు ఏర్పాడి పలుమారు రోడ్డు ప్రమాదాలు జరిగాయి.ఈ విషయాన్ని గుర్తించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి ఆయన వెంటనే స్పందించి వారి సొంత నిధుల నుండి రెండు లక్షల రూపాయల వెచ్చించి పెద్ద చెరువు కట్టపై రోడ్డు మరమ్మతులు చేయిస్తున్నారు.పలు గ్రామ ప్రజలు,తాండ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సుధా పబ్బ మహేష్ గుప్తను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,పిలుట్ల మాజీ సర్పంచ్ సులోచన నరసింహారెడ్డి,శివంపేట్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,తాజా మాజీ ఎంపీటీసీ గోవింద్ నాయక్,రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి,పెద్ద గొట్టిముక్కుల తాజా మాజీ ఉపసర్పంచ్ నవీన్,మాజీ ఎంపిటిసి కేశ్య కొత్తపేట్ శేఖర్ గౌడ్,అశోక్,చిక్కుడు బాలేష్,అల్లిపూర్ రామకృష్ణ రాజు శివంపేట్ వార్డు సభ్యులు ముయ్యడి సింహం,వంజరి కొండల్, బసంపల్లి పోచగౌడ్,పంబాల సంతోష్,కుంట రాజు,సీనియర్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్,దొడ్ల అశోక్, రమేష్ నాయక్,మోహన్ నాయక్ సురేష్ నాయక్,పి ఎంజి యువసేన సభ్యులు,తాండ వాసులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి





**వీహెచ్ పి డిమాండ్**

**ఉప్పల్ రింగ్ రోడ్డులో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్,ల ఆధ్వర్యంలో ధర్నా**

**ఉప్పల్,ఏప్రిల్ 19(సూర్యరేఖ)** విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం విశ్వహిందూ పరిషత్,జరంగ్ దళ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. వక్ఫ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పశ్చమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న అమానుష దాడులకు నిరసనగా విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్,లు ఉప్పల్ రింగ్ రోడ్డులో ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని, హిందువులపై దాడులకు తలబడుతున్న జీహాదీ మూకలను వెంటనే అరెస్టు చెయ్యాలని ఆరోపించారు.బెంగాల్ లో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని,విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు డిమాండ్ చేశారు.బెంగాల్ హింస విషయమై విశ్వహిందూ పరిషత్ డిమాండ్లతో కూడిన మెమోరాండంను మేడ్చల్ మల్గాజిగిరి కలెక్టర్ కి అందించడం జరిగింది.ఈ సందర్భంగా ధర్నాలో ముఖ్య అథిదిగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ కార్యదర్శి తొట భాను ప్రసాద్ మాట్లాడుతూ...హిందువులపై దాడులు చేస్తున్న జీహాదీల పై కఠిన చర్యలు తీసుకుని,బెంగాల్లో వెంటనే రాష్ట్రపతి పాలన విధిచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మహంకాలి విభాగ్ సంఘటన కార్యదర్శి నాగమల్ల శ్రీనివాస్ విభాగ్ సహ్ కార్యదర్శి రాఘవేందర్ జిల్లా అధ్యక్షులు ముక్తా నాగ రమేష్ నాయుడు జిల్లా కార్యదర్శి టి.రమేష్ రెడ్డి,జిల్లా సహ కార్యదర్శి రమేష్,జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ సునిల్ నాయక్, బజరంగ్దళ్ జిల్లా సహ సంయెజక్ అరవింద్, దుర్గవాహిని జిల్లా సంయోజిక క్రిష్ణ వేణి,మేడిపల్లి ప్రఖండ అధ్యక్షుడు ప్రభాకర్ బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.వి హెచ్ పి.బజరంగ్దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి మహేష్ కుమార్, బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర,బలవంత చారి,గౌనె శ్రీకాంత్ కాటేపల్లి రవీందర్ రెడ్డి పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, గొరిగ వెంకటేష్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బేండే శ్రీనివాస్ వంజరి దువ్వాళ రమేష్ మద్దెల పద్మ, నామ అనిత,భాస్కర్ రెడ్డి ప్రకాష్ సందీప్ యాదవ్ వెంకట్ వినయ్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శిక్షణ తరగతులు





**శిక్షణ తరగతులను ప్రారంభించిన ఐపీఎస్ రాహుల్ హెగ్డే**

**ఉప్పల్,ఏప్రిల్ 19(సూర్యరేఖ)**ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుమ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శిక్షణ తరగతులను ఐపీఎస్ రాహుల్ హెగ్డే శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భవిష్యత్తులో ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు పైనే ఆధారపడి పనిచేస్తుందని ఇలాంటి కృత్రిమ మేధస్సును నేర్చుకొని దేశానికి ఉపయోగపడే విధంగా సరికొత్త కార్యక్రమాలను రూపొందించాలని తెలియజేశారు. డిప్యూటీ కలెక్టర్ బుగ్గ జయమ్మ,కూళ్ల రవికుమార్ జిహెచ్ఎంసి స్పెషల్ గ్రేడ్ కమిషనర్,లు కృత్రిమ మేధస్సుని నేర్చుకొని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకొని దుర్వినియోగ పరచొద్దని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ,గొరిగే మల్లేష్ కురుమ మాజీ ఏజీపీ చిందం వెంకటేష్ కురుమ,అధ్యక్షులు బర్ల కృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు,సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ జన్ని రఘు కురుమ,ఎర్ర శ్రీనివాస్ కురుమ ప్రధాన కార్యదర్శి,రేవు కృష్ణయ్య కురుమ ఉప్పల్ అసెంబ్లీ కురుమ సంఘం అధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ అసెంబ్లీ ఉపాధ్యక్షుల బెల్లం గట్టయ్య కురుమ అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొండ్ర హనుమంతు కురుమ బండారి హనుమంతు కురుమ,బండారి మంజుల కురుమ,గొరిగే దేవేందర్ కురుమ కోషిక సత్యనారాయణ కురుమ, నాయకులు గొరిగే కృష్ణ కురుమ గోపు సదానంద్ కురుమ కొల్లు ఐలయ్య కురుమ బట్కీర్ బీరప్ప కురుమ బచ్చ శివ కురుమ గొరిగి సతీష్ కురుమ మహిళా నాయకులు ముత్యంగారి లతా కురుమ గొరిగే నాగమణి కురుమ,చిందం కావ్య కురుమ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా ప్రజాల వద్దకే అధికారులు






**గ్రీన్ హిల్స్ కాలనీ సందర్శించిన నాయకులు, అధికారులు**

**ఉప్పల్,ఏప్రిల్ 19 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్లాపూర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ తో శనివారం మున్సిపల్ ఈ.ఈ.నాగేందర్, ఏ.ఈ.స్రవంతి మల్లాపూర్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ -2 లో సందర్శించారు.ఓపెన్ నాలాను బాక్స్ డ్రెన్,సీసీ రోడ్లు లను వేయాలని కాలనీవాసులు కోరారు.ఈ కార్యక్రమంలో కోయగూర బాలరాజ్,మనోహర్ రాంపల్లి సాయి,గుడిసె సాయి,గడ్డం వినేష్ యాదవ్, విజయ్ అల్తాఫ్ మహేష్ సురేందర్ ప్రకాష్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు..

**అప్జలొదీన్**



**బెల్లంపల్లి,ఏప్రిల్ 19(సూర్యరేఖ)** బహిరంగ ప్రదేశాలు,దేవాలయ ఆవరణల్లో మద్యం సేవిస్తున్న యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. బంగారు మైసమ్మ దేవాలయం ఆవరణలో కొంతమంది యువకులు మంటరి శ్రీకాంత్ కారుపాకల శ్రీకర్,ఆత్రం శ్రీకాంత్,చింతపురి మధు కొండారి అంజన్న,లు మద్యం సేవించారు.స్థానికులు ఫిర్యాదు చేయడంతో తాళ్ల గురజాల పోలీస్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.తాళ్ల గురజాల సీఐ అప్జలొదీన్ యువకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం సీఐ మాట్లాడుతూ. బహిరంగ ప్రదేశాలు,దేవాలయ ఆవరణల్లో కొంతమంది యువకులు మద్యం సేవిస్తున్నారని సమాచారం ఉందని తెలిపారు.మొదటిసారి పట్టుబడడంతో కౌన్సెలింగ్ ఇస్తున్నామని,మరోసారి పట్టుబడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో త్రీటౌన్ ఎస్ఐ,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్,అంజన్ కుమార్ లపై ఫిర్యాదు



**కామారెడ్డి,ఏప్రిల్19(సూర్యరేఖ)** నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ నాయకులపై బీజేవైఎం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణుమాట్లాడుతూ..కాంగ్రెస్ ఈడీ కార్యాలయం ముందు ధర్నాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై,కేంద్ర మంత్రి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ లు అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని,వెంటనే మోడీ, కిషన్ రెడ్డిలకు క్షమాపణలు చెప్పాలని,లేని యెడల బీజేవైఎం నాయకులంతా ఎక్కడిక్కడే అడ్డుకుంటామని హెచ్చరించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు నోరును అదుపుపెట్టుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా జిల్లా నాయకులు ఈకే ప్రభాకర్ గద్దమీది నరేష్,పట్టణ అధ్యక్షులు రాజేష్,కన్వీనర్ భరత్, కార్యదర్శి జంగం సాయి,రాజ్ గోపాల్, అరుణ్, వినయ్, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.


## బట్టలు ఉతకడానికి చెరువులోకి వెళ్లి మహిళ మృతి



**రామాయంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** బట్టలు ఉతకడానికి చెరువులోకి వెళ్లి మహిళ శవమై కనిపించిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామానికి చెందిన బొగ్గుల అమృత భర్త సిద్ధరాములు(40) సంవత్సరాలు.వృత్తి వ్యవసాయం చేస్తుంటారు.పాండ చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోగా ఆమె ఆచూకీ గురించి చుట్టుపక్కల వెతుకుతుండగా శనివారం ఉదయం 8 గంటలకు పాండ చెరువులో శవమై కనిపించిందని,మృతురాలి భర్త బొగ్గుల సిద్ధరాములు ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చెరువులో నుండి మృతదేహాన్ని బయటకు తీశారు.పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట మార్చురీకి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాల గురజాల ప్రజల మంచి నీటి సమస్యను పరిష్కరించాలి





**ఓపిడిఆర్ డిమాండ్**

**బెల్లంపల్లి,ఏప్రిల్ 19(సూర్యరేఖ)** రక్షిత మంచినీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మాల గురిజాల ప్రజలు గత ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని గ్రామ గ్రామానికిపైప్ లైన్లు వేసింది.కానీ ఇప్పటివరకు చుక్క నీరు మాల గురుజాల గ్రామపంచాయతీకి చేరలేదు. కాంట్రాక్టర్ కు మాత్రం వేల కోట్ల లబ్ధి చేకూరింది.దశాబ్దాల క్రితం వేసిన బోరుబావులనె నమ్ముకుని,త్రాగునీటి పై ఆధారపడుతున్నారు.బోరు బావుల్లో నీరు ఆ ప్రాంత భూగర్భ స్థితిపై ఆధారపడి ఉంటుంది.ఈ నీరు తాగిన మాలపూరిజాల ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ మంచం ఎక్కుతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి ఆసుపత్రులకు వెళ్లిన మళ్లీమళ్లీ అదే నీరు త్రాగాల్సిరావడంతో అవే రోగాలతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. రక్షిత మంచినీరు అందించాలని ఎన్ని సార్లు ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్న నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారు.తప్పనిసరి పరిస్థితుల్లో వేసవికాల పరిస్థితుల దృశ్య ఆ బోరు బావి నీటిని తాగాల్సిన పరిస్థితి నెలకొంది.ఊరిలో మరికొన్ని బోర్లు ఉన్నప్పటికీ,బోగ.పెంటయ్య స్థూపం వద్ద గల బోరు బావి నీటిని తాగునీటిగా మెజార్టీ ప్రజలు ఉపయోగిస్తారు.ఇప్పుడు రోగాల బారిన పడ్డ తర్వాత నీటిని పరీక్షలకు పంపించిన అటువంటి ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు బోరు బావి నీరు సురక్షితమా కాదా అన్నది ఎందుకు పరీక్షించలేదు.? ప్రజలు రోగాల బారిన పడి మృతి చెందిన తర్వాత వరంగల్ కు నీటి పరీక్షలు జరపటానికి పంపారు. ఇన్ని రోజులు ప్రజలకు రక్షిత మంచినీరు అందిస్తున్నాం..లేదా అనేది అధికారులకు తెలియకపోతే ఎలా?. రోగాల బారిన పడ్డ తర్వాత అది పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చినంక..ఇప్పుడు ఐదు బృందాలను పంపాము సమస్య ఏమిటో విచారణ జరుపుతన్నాం. నిమ్స్ ఆసుపత్రి నుండి నలుగురు కిడ్నీ వైద్య నిపుణులను పిలిపిస్తున్నాం..అని డిప్యూటీ డిఎంహెచ్ ఓ,డా. సుధాకర్ నాయక్ అనడం సమస్య తీవ్రతను తెలియజేస్తున్నది.ఈ ఊరిలో కేవలం నలుగురికి మాత్రమే కిడ్నీ సమస్య వచ్చిందని,ఇది కూడా జన్యుపరమైన సమస్య అని మిగతా వారి రక్తనమోనాలు పరిశీలించిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం సంబంధిత గ్రామపంచాయతీ,ప్రభుత్వ ఆర్డబ్ల్యూఎస్ అధికారుల బాధ్యతరాహిత్యమే అవుతుంది.ఇంత జరుగుతున్న స్థానిక శాసనసభ్యులు గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలు శూన్యం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు,జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రాతిపదకన మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి రక్షిత మంచినీళ్లు అందించాలని డిమాండ్ చేస్తున్నాం.. లేనిపక్షంలో ప్రజలు చేపట్టే ఆందోళన పోరాటాలకు ప్రభుత్వము సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఓపిడిఆర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్నం శంకర్, మోహన్,మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

# హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణానికి కోర్టు అనుమతి





**కోర్టు తీర్పుతో హర్షం వ్యక్తం చేసిన సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ నిర్వాహకులు..**
**న్యాయం గెలిచింది శ్రీకృష్ణ బలరామ టన్ షిప్ నిర్వాహకులు..**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, ఏప్రిల్19 (సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా భీమారం మండలం 85 ఎకరాల వెంచర్లో ఐదు ఎకరాలు మందిర నిర్మాణానికి స్థలం కేటాయించి శ్రీకృష్ణ బలరామ మందిరాన్ని నిర్మించేందుకు సీస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ వారు ప్రయత్నిస్తుండగా కొంతమంది స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.ఈ విషయమే కోర్టు తీర్పు మందిర నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో ఐదు ఎకరాలలో మందిరాన్ని నిర్మించడానికి సరైన మార్గం ఏర్పడినదని సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ,శ్రీకృష్ణ బలరాం టౌన్షిప్ నిర్వాహకులు తెలిపారు.త్వరలోనే డిటిసిపి లేఔట్ అనుమతులతో ప్లాట్ల విషయాలు కొనసాగుతాయని విక్రయదారులు ఎలాంటి అపోహలకు పాల్పడకుండా ఆహ్లాదకరమైన ఈ వెంచర్లో ప్లాట్ల కొనుగోలు చేపట్టాలని సీస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ శ్రీకృష్ణ బలరామ సంస్థ నిర్వాహకులు తెలిపారు.

## బానిస బతుకులను విముక్తి చేసిన మహనీయులు

## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**నిజాంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** బుద్ధుడు,అశోకుడు,మహాత్మ జ్యోతి రావు పూలే,అంబేద్కర్ జగ్జీవన్ రామ్,తదితర మహనీయులు దళిత బహుజనుల బానిస బతుకులకు విముక్తి కల్పించారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని వంజరి సంఘంలో శనివారం మహనీయులు జయంతోత్సవ సభను దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సభలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ. మహనీయుల త్యాగల వల్లనే దళిత బహుజనుల బతుకులలో వెలుగులు నింపారన్నారు. మహనీయులు పోరాటం చేయకపోతే మనకు హక్కులు అమలులోకి వచ్చెవి కావన్నారు. మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ సమాజ మార్పు కొసం పని చెయాలన్నారు.భారత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలన్నారు. ఉన్నత చదువులు చదువుకునె విధంగా ప్రొత్సాహించాలని ప్రభుత్వం అమలు చెస్తున్న అంబేద్కర్ విద్యానిధి,బెస్ట్ అవలెబుల్ తదిత పధకాలను సద్వినియోగం చెసుకొవాలన్నారు. ఈ సభలో భారత రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,జిల్లా అధ్యక్షుడు గురుగుల శ్రీనివాస్,మాల మహానాడు మండల ఉపాధ్యక్షులుఎల్లం,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబు,చంద్రం,బ్యాగారీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మతం పేరుతో కవ్వింపు చర్యలు మానుకోండి!

**అంబేద్కర్,చత్రపతి శివాజీ వేరువేరు కాదు గుర్తుంచుకోండి!!**



**అందోల్,ఏప్రిల్19(సూర్యరేఖ)**మతం పేరుతో కవ్వింపు చర్యలు మానుకోవాలని సాహసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్పారం ప్రకాశం అన్నారు.కొంత మంది మత చాందస్సవాదులు శివాజీని,అంబేద్కర్ ను వేరువేరుగా చిత్రీకరించి బహుజన వాదుల మధ్య అంతరాలు సృష్టించడం తక్షణం మానుకోవాలని హెచ్చరించారు.మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ఆ గ్రామానికి చెందిన షెడ్యూల్ కులాల (ఎస్సీ)యువకులు కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆ గ్రామానికి వెళ్లే దారిలో ఏప్రిల్ 14 న ఆ మహనీయుడు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడాన్ని జీర్ణించుకోలేని కొంతమంది మత చాందస వాదులు ఆ విగ్రహం పరిసర ప్రాంతంలో కావాలనే దురుద్దేశంతో బాబాసాహెబ్ విగ్రహాన్ని అవమానపరిచే విధంగా ఆ విగ్రహాన్ని ఎవ్వరికీ కనిపించకుండా విగ్రహం ముందే చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ ను అవమానించాలనే దురుద్దేశంతో అంతరాయం సృష్టించడంతో ఆ గ్రామ యువకులందరూ ఆందోళనకు దిగారు.ఈ విషయం తెలుసుకున్న సామాజిక హక్కుల సంఘం (సాహసం) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్పారం ప్రకాశం,ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బుచ్చంద్ర,మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి,ఎంఎస్పి సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గంద గళ్ళ ప్రసాద్,మాల మహానాడు మైసయ్య,మాల మహానాడు కొల్చారం మండల అధ్యక్షుడు పెంటయ్య అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రభాకర్,కిరణ్,వంశీ తదితరులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ. బహుజన మహనీయులకు లేని కులం మతం నేడు వారి వారసులకు ఎందుకని ప్రశ్నించారు.భారత దేశ ధర్మం మనిషి గౌరవాన్ని కాపాడేదని ఆ సనాతన ధర్మం పేరుతో అధర్మ చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని నా దేశ ప్రతిష్టను చెడ గొడుతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు

## సొసైటీ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దామోదర రాజానర్సింహా




**అందోల్,ఏప్రిల్ 19(సూర్యరేఖ)** నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగిశెట్టి కోరిక మేరకు జొన్నలా కొనుగోలు కేంద్రాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామో దర్ రాజనర్సింహా ప్రారంభించారు. క్వింటలకు మద్దతూ దర రూ.3371 వేలకు ప్రభుత్వం ప్రకటించింది.మునిపల్లి రాయికోడ్ మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సొసైటీ చైర్మన్ నాగిశెట్టి తెలిపారు.

## వక్ఫ్ బోర్డు సంస్కరణల చట్టం విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు



**కామారెడ్డి,ఏప్రిల్19(సూర్యరేఖ)**మత రాజకీయం కోసమే కొందరు ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు.ఈ మేరకు శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వక్ఫ్ బోర్డు సంస్కరణ చట్టంపై అవగాహన కార్యక్రమం పేదల హక్కులు పేదలకే చెందుతాయనే శీర్షికతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర వక్ఫ్ సుధార్ జన జాగరణ్ అభియాన్ సభ్యులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..వక్ఫ్ చట్ట సవరణ వల్ల సామాన్య ముస్లింలకు ఎలాంటి నష్టం జరగదు అని అన్నారు.ఈ చట్టం ప్రధానంగా వక్ఫ్ భూముల దుర్వినియోగాన్ని అరికట్టడం,పేద ముస్లిం సమాజానికి ఆస్తి పరిరక్షణ అందించడం,వాటి ఆదాయాన్ని ముస్లిం సమాజానికి లాభదాయకంగా ఉపయోగించేందుకు చేసిందే తప్ప ప్రతి పక్షాల ఆరోపిస్తున్నట్టు కాదని అన్నారు.వక్ఫ్ ఎవరి ఆస్తిని అయినా తనది అని వాదించినప్పుడు ఆ ఆస్తి హక్కుదారు కోర్టుకి వెళ్లేందుకు హక్కు కల్పించబడిందని,ఇకపై ప్రభుత్వ ఆస్తులను వక్ఫ్ తన ఆస్తులుగా క్లెయిమ్ చేయరాదని అన్నారు.ఈ వక్ఫ్ సవరణ పై ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని,ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజలకు ముఖ్యంగా ముస్లింలను కలిసి నిజాలు తెలియజేయాలని అన్నారు.

# “రైతాంగానికి నాణ్యమైన విత్తనం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు”

**వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రెండు వినూత్న కార్యక్రమాలు -**
**ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**




**రాజేంద్రనగర్,ఏప్రిల్19(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 116వ అకడమిక్ కౌన్సిల్ సమావేశం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షతన శనివారం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం సెమినార్ హాల్ లో జరిగింది.ఈ సమావేశ వివరాలను ఉపకులపతి మీడియాకు వివరించారు.ఆరు నెలల క్రితం విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తాను విశ్వవిద్యాలయం లో అనేక పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టాన న్నారు. భవిష్యత్తులోనూ అవి సాగుతాయన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు,మార్కెట్ పరిస్థితులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్నాలజీల నేపథ్యంలో శాస్త్రవేత్తల పరిశోధనలు మారాలని ఆయన సూచించారు.భారతీయ వ్యవ సాయ పరిశోధన మండలి ఐసిఏఆర్ కాలానుగు ణంగా పునర్వ్యవస్థీకరణ అవుతోందని, తాను ఆ దిశగానే వ్యవసాయ విశ్వవిద్యాల యంలో మార్పులకు శ్రీకారం చుట్టానన్నారు. విశ్వవిద్యా లయంలో సుమారు 300 బోధన సిబ్బంది ఖాళీల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరామన్నారు. ఈ ఎంపిక పూర్తిపారదర్శకతతో చేపడతామ న్నారు. ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు పూర్తి న్యాయం చేస్తామన్నారు.విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని శనివారం అకడమిక్ కౌన్సిల్ నిర్ణయించిందని జానయ్య తెలిపారు. అందులో భాగంగా తొలుత 10 మంది నేపాల్ విద్యార్థుల కు ప్రవేశాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా పిహెచ్ డి చేసిన ప్రతి విద్యార్థికి నెలకి రూ.30 వేలు ఉపకార వేతనం ఇస్తూ రెండేళ్ల పాటు విశ్వవిద్యాలయంలోనే పోస్ట్ డాక్టోరల్ అకడమిక్ అప్రెంటిస్ షిప్ చేసుకునే అవకాశం ఇస్తూ వారి సేవలను విశ్వవిద్యాలయం వినియోగించుకుం టుందన్నారు. ప్రభుత్వం ఎప్పుడు కొత్త వ్యవసాయ కళాశాలల్ని ఏర్పాటుచేసినా అందుకు అవసరం ఆయన చర్యలు తీసుకోవడానికి అకాడమిక్ కౌన్సిల్ సంసిద్ధత వ్యక్తం చేసిందని జానయ్య వివరించారు.అదేవిధంగా రైతాంగానికి మరింత విస్తృత సేవలు అందించడానికి రెండు కొత్త కార్యక్రమాల్ని త్వరలో అమలు చేయనున్నా మని ప్రకటించారు “నాణ్యమైన విత్తనం – రైతుకి నేస్తం” పేరిట వచ్చే జూన్ రెండో తేదీన రాష్ట్రంలోని 12 వేల రెవెన్యూ గ్రామాల్లో ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. వరి కందులు,పెసలు, మినుములు,జొన్న పంటలకు సంబంధించి ఒక గ్రామంలో 3-5 మంది రైతుల చొప్పున సుమారు 40 వేల మంది రైతులకు నాణ్యమైన విత్తనం అందిస్తున్నామ న్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా యూరియా వాడకం,పురుగు మందుల సక్రమ వినియోగం,నీటి సమర్థ యాజమాన్యం వంటి 5-6 అత్యవసర సాగుకి సంబంధించిన అంశాలపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు మే 6వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు”రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు – అన్నదాతల అవగాహన కార్యక్రమం” నిర్వహిస్తా మన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఒక్కో శాస్త్రవేత్త బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థి,పీజీ విద్యార్థులతో కలిసి వారానికి ఒక గ్రామం చొప్పున 6 వారాల్లో 6 గ్రామాలు సందర్శిస్తారని ఉపకులపతి వివరించారు.విశ్వవిద్యాలయాన్ని అత్యుత్తమ 10 ర్యాంకుల జాబితాలో నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అల్దాస్ జానయ్య పిలుపుని చ్చారు.ఈ అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జిఈసిహెచ్ విద్యాసాగర్, విశ్వవిద్యాలయ అధికారులు,అకడ మిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్రాల నుండి హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు ప్రభుత్వం సహకారం

**షబ్బీర్ అలీ**



**కామారెడ్డి,ఏప్రిల్19(సూర్య రేఖ)** ఉమ్మడి రాష్ట్రాల నుంచి హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులకు ప్రత్యేక సహకారం అందిస్తామని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఏపీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ లు తెలిపారు.శనివారం సంయుక్త హజ్ సమీక్ష నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నుండి 1200 మందితో సహా మొత్తం 12,000 మంది యాత్రికులకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల హజ్ కమిటీల అధికారుల మధ్య సంయుక్త సమన్వయ సమావేశం సెక్రటేరియట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. హజ్-2025 తీర్థయాత్ర కోసం జరుగుతున్న విస్తృత ఏర్పాట్లను సమీక్షించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభ్యర్థన మేరకు నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అధ్యక్షత వహించగా,ఏపీ నుంచి వచ్చిన ప్రతినిధుల బృందానికి నాయకత్వం వహించిన ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. ప్రభుత్వ కార్యదర్శి (మైనారిటీ సంక్షేమ శాఖ,ఏపీ) సిహెచ్. శ్రీధర్ వారి యాత్రికులకు మద్దతు ఇవ్వడం లో ఆంధ్రప్రదేశ్ అధికారుల నుండి పూర్తి సహాయాన్ని చురుకుగా పాల్గొంటారని హామీ ఇచ్చారు.నిష్క్రమణ దశ అంతా తెలంగాణ అధికారులతో ఏపీ నుంచి ఓ ప్రత్యేక బృందం సన్నిహిత సమన్వయంతో ఉంటుందని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియాబానీ ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ ఎస్కే హసన్ బాషా,ఏపీ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.ఎండీ గౌస్ పీర్,తెలంగాణ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సజ్జాద్ అలీ,తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ రాష్ట్ర అధ్యక్షుడు ఫహీం,ఎండీ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**శివంపేట,ఏప్రిల్19(సూర్య రేఖ)**మెదక్ జిల్లా శివంపేట మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో గత రెండు రోజులుగా వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆర్థిక సహాయం అందించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ కొండలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతే రాజు అనే నానుడిని నిజం చేయాలంటే ఆపదలో ఉన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.పంటనష్టంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం తక్షణ సహాయం క్రింద నిధులను విడుదల చేసి వారికి అందే విధంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని పత్రిక ప్రకటనలు కొండల్ రావు తెలిపారు.

## హరీష్ రావు భావోద్వేగం

**మెదక్ :** లీకి రాజు అయిన తల్లికి కొడుకే అనే సామెత మనం తరచుగా వింటుంటాం.. అమ్మా.. నాన్నా ప్రేమ, ఆప్యాయత, అనుబంధం అందరికీ ఒక్కటే.. వీటి గురించి విన్నా.. కళ్లారా చూసినా.. చాలా మంది భావోద్వేగానికి లోనవుతారు.. అచ్చం అలాంటి సందర్భమే సిద్దిపేటలో కనిపించింది. మాజీ మంత్రి హరీష్ రావు నిత్యం ప్రజలను, యువకులను, విద్యార్థులను.. కాలానికి, పరిస్థితులకు అనుకూలంగా పలు సూచనలు చేస్తూ ముందుకు తీసుకెళ్తుంటారు. అయితే.. విద్యార్థులను ఉద్దేశించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీష్ రావు కన్నీళ్లు పెట్టారు.విద్యార్థులు భవిష్యత్తులో ముందుకెళ్లడానికి, ఉన్నతంగా ఎదగడానికి ప్రోత్సాహాన్ని అందించేలా.. భద్రంగా ఉండాలి.. భవిష్యత్తులో ఎదగాలి.. అనే కార్యక్రమాన్ని సిద్ధిపేటలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని తన పరిస్థితుల గురించి వివరించింది.. తాను రెండవ తరగతిలో ఉన్నప్పుడే తన తండ్రి చనిపోయాడని.. తన తల్లి కష్టపడి స్కూల్ ఫీజు కడుతుంది అంటూ.. విద్యార్థిని కంటతడి పెట్టింది..

# రెడ్ క్రాస్ సొసైటీ,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం






**నిజాంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,లయన్స్ క్లబ్,ఆధ్వర్యంలో మల్లారెడ్డి దావఖాన మేడ్చల్ సహకారంతో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక తహసిల్దార్ రమ్యశ్రీ ఎస్ఐ రాజేష్,ల చేతుల మీదుగా ప్రారంభించా రు.ఈ వైద్య శిబిరంలో ఉచితంగానే బీపీ,షుగర్, కంటి,చెవి,గొంతు,వరిబీజం, సంబంధించిన సమ స్యల పట్ల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 250 నుండి 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా టాబ్లెట్లను అందించామన్నారు. దీర్ఘకా లిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా నే శస్త్ర చికిత్సలు ఆపరేషన్ చేయించడానికి వీలు గా మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత బస్సు ప్రయా ణం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ అవకా శాన్ని గ్రామ ప్రజలు సద్వినియం చేసుకో వాలని తెలిపారు.ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్న గ్రామస్తు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథఏఈ బిక్షపతి,ఆర్ఐ ఇమాద్,మాజీ ఎంపిటి సి చింతల స్వామి,కాంగ్రెస్ నాయకులు మసూద్ అలీ,మోహన్ రెడ్డి,రవీందర్ రెడ్డి,భాస్కర్ గౌడ్, మహేందర్ రెడ్డి,చింతల నాగరాజు,పంజా మహేందర్ నసిరుద్దీన్ లింగంగౌడ్ రాజిరెడ్డి శామల మహేష్,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు దామోదర్, తిరుపతి గౌడ్,శివ కుమార్, డాక్టర్లు భరత్ రమ్య స్వాతి హర్షిత వెంకట కృష్ణ సాయి సంకల్ప గుప్త,మార్కెటింగ్ మేనేజర్ హరికృష్ణ రవికాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**శివంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** అన్నదానం ఒక పూట ఆకలిని తీరుస్తే,విద్యా దానం అన్ని పూటలా ఆకలి తీరుస్తుందనే నానుడిని నిజం చేస్తూ శివంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మన ఊరి- మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలను నిధులు నిలిచిపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు ఆపేయడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఉపాధ్యాయుల ద్వారా విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా సహృదయంతో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజకీయాలకు అతీతంగా పాఠశాల మరమ్మతులకు ముందుకు వచ్చారు.దాదాపు గా రూ.9 లక్షల వరకు తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పాఠశాల మరమ్మత్తులో భాగంగా పాఠశాలకు డోర్లు,కిటికీలు,ఫ్యాన్లు,గ్రీన్ బోర్డ్స్, నీటి కోసం వాటర్ ట్యాంక్,పాఠశాల ఆవర ణంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి మహనీయుల చిత్రపటాలు ,పిల్లలకు విద్యాబోధనకు ఉపయోగకరమైన తెలుగు వర్ణమాల,పిల్లల పెయింటింగ్స్ మొదలగు పిల్లలకు సౌకర్యార్థం ఏర్పాటు చేయడం అందరికీ తెలిసిన విషయమే.అందులో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శివంపేట పర్యటనలో భాగంగా ప్రాథమిక పాఠశాలను సందర్శించి మోడల్ స్కూల్ కు ధీటుగా తీర్చిదిద్దిన నవీన్ గుప్తను శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా




గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి,డిప్యూటీ కలెక్టర్ నగేష్ ఆర్డీవో ఎమ్మార్వో కమలాద్రి డిప్యూటీ ఎమ్మార్వో షఫీవుద్దీన్ ఎంపీడీవో నాగేశ్వరరావు,పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వ్యవసాయ అధికారులు లావణ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి,పిఎన్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## తలసేమియా బాధితుల కోసం ఏసీఎఫ్ ఆఫ్ బీజేఎంసీ చొరవ..

**కమిటీ సభ్యులు నరేందర్‌బాబు,వినయ్**




**రాజేంద్రనగర్,ఏప్రిల్19(సూర్యరేఖ)** తలసేమియాతో బాధితుల కోసం ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బిజెఎంసి ఎల్లవేళలా కృషి చేస్తుందని కమిటీ సభ్యులు నరేందర్ బాబు,విజయ్ పద్మనాభన్,లు అన్నారు.తలసేమియా బాధితుల కోసం బండ్లగూడ జాగీర్ లో గల ఎస్ఎంఆర్ వినయ్ అపార్ట్‌మెంట్స్ లో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బిజెఎంసి,ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రక్తదానంకు కృషి చేసిన ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బిజెపిఎంసి కమిటీ సభ్యులు నరేందర్ బాబు,విజయ్ పద్మనాభన్,లకు తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ వారు మొమెంటో,సర్టిఫికెట్లు బహూకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తలసేమియా అనేది ఒక వ్యక్తిలో వారి తల్లిదండ్రుల నుండి ఉత్పరివర్తన చెందిన జన్యువులు వారసత్వంగా రావడం వల్ల అభివృద్ధి చెందే ఒక రకమైన రక్త రుగ్మత అని తెలిపారు.తలసేమియాను వారసత్వంగా పొందిన రక్త రుగ్మత తల్లిదండ్రుల నుంచి శిశువుకు బదిలీ చేయబడుతుందని,ఇది శరీరంలో హిమోగ్లోబిన్ మొత్తాన్ని తగ్గిస్తుందన్నారు.తలసేమియా రోగులకు తరచుగా వారి పరిస్థితిని క్రమం తప్పకుండా రక్తమార్పిడి అవసరం అవుతుందన్నారు.రక్తమార్పిడి ఆలస్యం అయితే,సకాలంలో ఇవ్వకపోతే,రోగులకు రక్తహీనత తీవ్రమవుతుందన్నారు.అవయవ నష్టం,వృద్ధి,అభివృద్ధి సమస్యలు,ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరగడం,జీవన నాణ్యత సరిగా లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయన్నారు.ఈ రక్తదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్,లత సురేష్ గౌడ్,ఎస్ఎంఆర్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,ఏసీఎఫ్ సభ్యులు వినయ్ రెడ్డి,నదీమ్,సుధాకర్,నరేందర్ బాబు,విజయ్ పద్మనాభన్,రాధాకృష్ణ,శ్రీకాంత్ సలినోలు,ప్రసాద్ రెడ్డి,మహేందర్ రెడ్డి,ప్రదీప్,దీనదయాళ్,భాస్కర్ రావు,శశి రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంత దూరమైనా వెళ్తాం






**గుడ్ మార్నింగ్ మణికొండతో అనేక సమస్యల పరిష్కారం**

**బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,ఏప్రిల్19(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఎంత దూరమైన వెళ్తామని బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నట్లు వివరించారు.ఈ మేరకు ఎప్పటికప్పుడు కాలనీలలో పార్టీ తరపున పర్యటించి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. శనివారం పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణను సెక్రటేరియట్ కాలనీ వీధులలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా జలమండలి మంచినీటి సరఫరా కేంద్రం నుండి రాకపోకలకు ఉపయోగించే ట్రక్ డ్రైవర్లు నిర్లక్ష ధోరణితో వాహనాలను ఇష్టానుసారం అతి వేగంగా నడుపుతున్నారని,ఆ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మంచినీటి సరఫరా కేంద్రం ప్రక్కనే ఉస్మాన్ సాగర్ నుండి మీరాలం ట్యాంక్ కు నీటి సరఫరా చేసే కాండీడ్ లైన్ నుండి నేరుగా ఒక ఇంచ్ పైప్ లైన్ ద్వారా 24 గంటలు నీరు పారుతున్నా పట్టించు కొనే నాధుడే లేడని తెలిపారు. జలమండలి లైన్ మెన్‌ల హస్త లాఘవంతో వారి ఇష్టానుసారం వేళా పాలా లేకుండా నీటి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. వీధిదీపాలు పగలు వెలుగుతూ రాత్రి పూట అవసరం ఉన్న చోట్ల అసలు వెలుగడం లేదనీ విద్యుత్ శక్తి సరఫరా అవకతవకల కారణంగా విలువైన పరికరాలు దెబ్బ తింటున్నా యని,వీధి మొత్తంగా అనవసర వైర్లు ఉండి ప్రమాదాలకు తావివ్వొచ్చని పేర్కొన్నారు.రాత్రి కాగానే ఆకతాయి పిల్లలు ద్విచక్ర వాహనాలతో పాటు అల్లర్లు చేస్తున్నట్లు వెల్లడించారు.పోలీసు పెట్రోలింగ్ పెంచాలని కోరారు.వీధి శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా సఫాయి కర్మచారుల సేవలను ప్రతి రోజూ శుభ్రం చేయనివ్వకుండా అధికారులు వేధిస్తున్నారని పర్యవసానంగా చెత్త చెదారంలతో వీధి మొత్తం అపరిశుభ్రంగా ఉంటుందని వాపోయారు. పుప్పాలగూడ పైప్ లైన్ రోడ్డు వీధి చివర బార్,వైన్స్,హొటల్ కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు.అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో నాయ కులు కుంబగళ్ళ ధనరాజ్,గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు,బుద్ధోలు బాబు మాల్యాద్రి నాయుడు బిట్లుగు రాజు,ఉపేందర్నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్,సుమనళిని,బొడ్డు శ్రీధర్ శ్రీనివాస్ చారి, చెరుకూరి బాలాజీ,కోడిచెర్ల దేవేందర్, యాలాల కిరణ్,తిరుపతి,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేర నిరూపణలో సిసి కెమెరాలు కీలకంగా పనిచేస్తాయి

**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

**ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం**




**బెల్లంపల్లి,ఏప్రిల్19(సూర్య రేఖ)** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మందమర్రి పట్టణంలో గల ప్రాణహిత కాలనీలో సీసీ కెమెరాల ఉపయోగం అవసరంపై అవగాహన కలిపించగా కాలనీవాసులు సహకారంతో 16 సిసి కెమెరాలు కాలనీవాసుల సహకారంతో ఏర్పాటు చేశారు.బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,కాలనీవాసులతో కలిసి కమ్యూనిటీ సిసి కెమెరాలు ప్రారంభించారు.ఏసిపి మాట్లాడుతూ..సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన ప్రాణహిత కాలనీ ప్రజలకి అభినందనలు తెలిపారు.సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని,ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని,సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని,సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు ఛేదించడం జరిగిందని తెలిపారు.కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు.సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు.పోలీసుస్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటు కు కృషి చేసిన కాలనీ వాసులను ఏసిపి,సిఐ శశిధర్ రెడ్డి,స్థానిక ఎస్సై తో కలిసి సన్మానించి, మిగిలిన కాలనీవాసులకు ఆదర్శంగా నిలిచినందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్,పోలీస్ సిబ్బంది,ప్రాణహిత కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అజాగ్రత్త వల్లే రోడ్డు ప్రమాదాలు..!

**రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత**

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,ఏప్రిల్19(సూర్యరేఖ) :**అజాగ్రత్త వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..కేవలం మానవ తప్పిదాలు,నిర్లక్ష్యం,అజాగ్రత్త వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.చాలామంది రోడ్డు ప్రమాదాల భారీన పడి అర్ధాంతరంగా చనిపోతున్నారని అన్నారు. జాతీయ రహదారి వెంట ఉండే గ్రామాల ప్రజలు, వ్యవసాయ పనులకు వెళ్ళే వారు జాగ్రత్తగా వెళ్ళాలని సూచించారు.ప్యాసింజర్ వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం,అధిక లోడు తో వాహనాలు నడపడం ప్రమాదకరం అన్నారు.రహదారులపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ అనాతరైజ్డ్ పార్కింగ్ చేస్తే అలాంటి వాహనాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అధిక లోడ్ వల్ల వాహనాలు కడిషన్ తప్పి డ్రైవర్ సరైన పద్దతిలో వాహనాన్ని నడపడం ఇబ్బంది అవుతుందన్నారు.జిల్లాలో నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ నిభందనలు ఉల్లంఘించిన వారిపై జరిమాలు,కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు.వాహనదారులు కూడా బాధ్యతగా ఉంటూ నిభందనలు పాటించాలని అన్నారు.రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దు,హెల్మెట్ ధరించాలి,సీటు బెల్ట్ విధిగా పెట్టుకోవాలి అధికవేగంతో వాహనం నడపవద్దు,వాహన సామర్థ్యానికి మించి రవాణా చేయవద్దు,రాంగ్ పార్కింగ్,రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దు,ట్రిపుల్ రైడింగ్,బైక్ రేసింగ్ చేయవద్దన్నారు.అజాగ్రత్తతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబాలకు దుఃఖం మిగల్చవద్దని,ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## భూములు కోల్పోతున్న రైతులు వ్యాపారస్తులతో సమావేశమైన ఎంపీ రఘునందన్ రావు



**రామాయంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో జాతీయ రహదారి 765 డీజీ నిర్మాణంలో భాగంగా రామాయంపేట వద్ద బైపాస్ రోడ్డు నిర్మాణం విషయమై భూములు కోల్పోతున్న రైతులు,వ్యాపారులతో కలసి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం నాడు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సమావేశం నిర్వహించారు.బైపాస్ రోడ్డు నిర్మాణం వద్దని,పాత రహదారి గుండానే జాతీయ రహదారి నిర్మించాలని వారు ఎంపీతో మొరపెట్టుకున్నారు. ఇప్పటికే రామాయంపేటకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరిగిందని బైపాస్ రోడ్డు పూర్తయితే పరిస్థితి మరీ ఘోరంగా మారుతుందని రైతులు వాపోయారు.బైపాస్ రోడ్డు నిర్మాణానికిగాను గజిట్ విడుదలైనందున రోడ్డు నిర్మిస్తున్న భూములు ప్రభుత్వ పరమైనాయని ఎంపీ పేర్కొన్నారు. పట్టణం అభివృద్ధికై తనవంతు సహాకారం అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.భూములు కోల్పోతున్న బాధితులతో మే నెలలో కేంద్ర మంత్రి గడ్కరీతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని,సమస్యలు ఆయన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.బైపాస్ రోడ్డు నిర్మాణానికి గాను జాతీయ రహదారి బైపాస్ సర్వేను అడ్డుకోవద్దని ఆయన సూచించగా బాధితులు అంగీకరించలేదు.మా భూములు మాకే కావాలి అని ఎంపీని కోరిన భూ బాధితులు అంగీకరించలేదు.మా భూములు మాకే కావాలి మేము బైపాస్ రోడ్డుకు భూముల ఇవ్వమని తేల్చి చెప్పారు.ఈ విషయంలో మా భూములు కోల్పోకుండా మాకు ఎంపీ న్యాయం చేయాలంటూ ఆయనను కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్,మెదక్ ఆర్డీవో రమాదేవి,తహశీల్దార్ రజనీకుమారి,జాతీయ రహదారి డీఈ అన్నయ్య,ఇతర అధికారులు,భూ బాధితులు ఎర్రం నాగరాజు,దోమకొండ యాదగిరి,దోమకొండ రాములు,మోత్కు అశోక్, కాముని శంకరయ్య పట్టణ భూ భాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు





**శివంపేట,ఏప్రిల్19(సూర్య రేఖ)** భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్ భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ,తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శనివారం శివంపేట మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి,నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారిగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరించారు.భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి(ఆర్ఓఆర్) చట్టం- 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని,సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు.భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.అవగాహన సదస్సుల అనంతరం మే మొదటివారంలో అధికారులు గ్రామాల వారిగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు,సీసీఎల్ఏకు అప్పీల్ చేసుకోవచ్చని,ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు.దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు.భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి,కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు.అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు.ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద,కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు.ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి,ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు.భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు.భూ భారతి చట్టంపై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.ఈ సదస్సులలో స్థానిక అధికారులు రైతులు పాల్గొన్నారు.

# జైబాపూ,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్‌ను విజయవంతం చేయాలి






**రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ పిలుపు**



**శంషాబాద్,ఏప్రిల్19(సూర్యరేఖ)**జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ సమావేశాన్ని శంషాబాద్ మండలం లోని కవ్వగూడ గ్రామంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానికంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కవ్వగూడా గ్రామ కూడలి నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు.జైబాపు,జై భీమ్,జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు.బీసి కుల గణన,ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి నీరెడ్డి రాజు వెంకటేష్ గౌడ్,కవ్వగూడ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్,సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ ఇస్తారి తదితరులు ఉన్నారు.

## అసభ్య పోస్టులపై ఉక్కుపాదం..

**మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే పై అసభ్య పోస్టల్ పెట్టిన వ్యక్తిపై కేసు..**

**వ్యక్తులు ఫేమస్ కావడానికి తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు..**

**రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్**



**రామయంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలపై శంకరంపేట మండలం జప్తి సునూర్ గ్రామానికి చెందిన మేకల నర్సింగ రావు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుపై అసభ్య జాలాన్ని వాడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం పట్ల రామాయంపేట పోలీసులు కేసు నమోదు చేశారు.ఎవరైనా వ్యక్తులు ఫేమస్ కావడానికి నాయకులపై అసభ్య పదజాలాన్ని వాడితే కేసులు పెడతామని రామాయంపేట సిఐ వెంకట రాజాగౌడ్ తెలిపారు.మేకల నర్సింగరావుపై కేసు నమోదు చేసి అదే రోజు నోటీస్ జారీ చేయడం జరిగిందని ఆయన పత్రిక ప్రకటన తెలిపారు.ఇకముందు ఎవరైనా అనవసరంగా ఇలాంటి అసభ్య వ్యాఖ్యలు చేస్తే వారిపై కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## పోలీస్ స్టేషన్ ముందే ఆత్మహత్య చేసుకుంటా లావణ్య హెచ్చరిక

**హైదరాబాద్ :** రాజ్ తరుణ్ మాజీ ప్రేయసి మరోసారి వార్తల్లో వైరల్ అవుతోంది. అయితే రాత్రి కొంతమంది తన ఇంటికి వచ్చి దాడి చేయడానికి ప్రయత్నించారంటూ నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాజ్ తరుణ్, అతని పేరెంట్స్ మీద ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయడం లేదంటూ ఆరోపించారు. తనకు న్యాయం చేయకపోతే పోలీస్ స్టేషన్ ముందే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు.

## 2000 మందిపై చర్య తీసుకుంటారా

**హైదరాబాద్ :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం రోజురోజుకూ మరింత ముదురుతోంది. ఇదివరకే రాష్ట్రం నుంచి కేంద్రానికి, సుప్రీంకోర్టుకు విషయం వెళ్లగా ఆ భూములలో ఎలాంటి చర్యలు చేపట్టరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అయితే ఈ భూములకు సంబంధించి ఫొటోలు, వీడియోలు షేర్ చేసిన ఐఏఎస్ స్మితా సబర్వాల్ సహా పలువురికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. తనకు వచ్చిన నోటీసులపై స్మితా సబర్వాల్ స్పందించారు. పోలీసుల విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని స్పష్టం చేసిన ఆమె.. బీఎన్ఎస్ఎస్ చట్టం ప్రకారం స్టేట్మెంట్ ఇచ్చానంటూనే ఓ కీలక సందేహాన్ని లేవనెత్తారు. ఇది మరో వివాదానికి దారితీసేలా కనిపిస్తోంది. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓ విషయంపై క్లారిటీ అడిగారు. తాను షేర్ చేసిన పోస్టుకుగానూ నోటీసులు ఇచ్చారు ఓకే. అయితే తాను షేర్ చేసిన పోస్టును సోషల్ మీడియాలో 2 వేల మంది వరకు రీషేర్ చేశారు. వారందరిపై సైతం ఇదే విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందా స్మితా సబర్వాల్ సూటిగా అడిగారు. ఒకవేళ వారిపై అలాంటి చర్యలు లేవంటే.. తనను ఉద్దేశపూర్వకంగానే టార్గెట్ చేశారని తేలిపోతుంది. చట్టం ముందు అందరూ సమానులే, చట్టానికి ఎవరూ అతీతులు కాదనేది ఇక్కడ వర్తించడం లేదని స్పష్టమవుతోందని ఐఏఎస్ స్మితా సబర్వాల్ తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.మార్చి 31న హాయ్ హైదరాబాద్ అనే ఛీ హ్యాండిల్ లో పోస్టు చేసిన ఓ ఫోటోను స్మితా సభర్వాల్ రీపోస్టు చేశారు. జనీఊ లోపల ఉన్న మష్రూమ్ రాక్ ముందు బుల్డోజర్‌లను, ఒక నెమలి , ఒక జింక గిబ్లి శైలిలో చూస్తున్నట్లు అందులో ఉంది. నోటీసులోని విషయాలను వెల్లడించడానికి పోలీసులు ఇష్టపడటం లేదు. అయితేంఎ-జనరేటెడ్ చిత్రాన్ని షేర్ చేయడం గురించి ఃఔెూ (భారతీయ నాగరిక్ సురక్ష సంహిత) సెక్షన్ 179 కింద మేము ఆమెకు నోటీసు ఇచ్చామని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ూఉఊూ) మొహమ్మద్ హబీబుల్లా ఖాన్ మీడియాకు తెలిపారు. నోటీసులోని విషయాలను వెల్లడించడానికి అధికారి నిరాకరించారు.

## నేడు గగన్ పహాడ్ లో విద్యుత్ సరఫరాల అంతరాయం..



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 19**గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని జై భవాని విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.పిలికాన్ రబ్బర్ విద్యుత్ ఫీడర్,మెట్రో మాల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శాతం రాయి పారిశ్రామిక ప్రాంతం,మెట్రో మాల్ వెనకవైపు, గగన్ పహాడ్ కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## అజారుద్దీన్‌కు బిగ్ షాక్

**హైదరాబాద్ :** టీమిండియా మాజీ క్రికెటర్, మహ్మద్ అజారుద్దీన్ కు బిగ్ షాక్ తగిలింది. హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో అజారుద్దీన్ పేరు తొలగించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో నార్త్ స్టాండ్ కు అజారుద్దీన్ పేరు తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సీఏ కు అంబుడ్స్ మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశాలు జారీ చేశారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్ పై అంబుడ్స్ మన్ జస్టిస్ ఈశ్వరయ్య విచారణ జరిపారు. హెచ్‌సీఏ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో అజారుద్దీన్ నార్త్ స్టాండుకు తన పేరు పెట్టుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.



# ఎందుకీ పైశాచిక ఆనందం

## సినిమాను చంపే హక్కు మీకు లేదు.. మిమ్మల్ని క్షమించకూడదు

నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ మూవీ ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి మిక్స్‌డ్ రివ్యూలు వస్తున్నాయి. మిశ్రమ స్పందన మధ్య సినిమా తొలిరోజు దాదాపు రూ.5 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. డిస్ట్రిబ్యూటర్లు పెట్టిందంతా మంగళవారం లోపు తిరిగి వచ్చేస్తుందని కళ్యాణ్ రామ్ ధీమాగా ఉన్నాడు. అయితే విజయశాంతి మాత్రం సినిమాకు నెగెటివ్ రివ్యూ ఇచ్చినవారిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం ఏర్పాటు చేసిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్‌లో విజయశాంతి మాట్లాడుతూ.. సినిమాను ఖూనీ చేద్దామనుకునే వారికి మా హెచ్చరిక.. సినిమాలపై తప్పుడు ప్రచారం చేసే వారు తమ పద్ధతి మార్చుకోవాలి. కొంత మంది కావాలనే శాడిజంతో సినిమాల్ని ఇబ్బందిపెడుతున్నారు. ప్రతి ఒక్క మూవీ ఆడాలనేది మా కోరిక. బాగున్న సినిమాను బాగా లేదని, బాగోలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం ఏంటి? చిన్న మూవీ అయినా పెద్ద మూవీ అయినా ఎన్నో ఆశలతో పరిశ్రమలోకి వస్తారు. సినిమా నచ్చకపోతే చూడకండి, నిశ్శబ్దంగా ఉండండి. సినిమా నచ్చలేదని.. ఖూనీ చేద్దామని కొన్ని దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయి. థియేటర్లలో ప్రజలు మా మూవీ చూసి అద్భుతంగా ఉందంటున్నారు. ప్రజలకు నచ్చిన సినిమాలపై మీకెందుకు అంత పైశాచిక ఆనందం. మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి.. అంతేకానీ మంచి చిత్రాలను చంపే హక్కు మీకు లేదు. సినిమా ఇండస్ట్రీని బతికించండి. సినిమాను చంపేస్తే కొన్ని జీవితాలు పోతాయి. కోట్లు ఖర్చుపెట్టి తీసే సినిమాలను నాశనం చేసేవాళ్లను జీవితంలో క్షమించకూడదు అని విజయశాంతి పేర్కొంది.



# పెళ్లిపై నమ్మకం లేదు

దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె తోపు హీరోయిన్. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో కుర్ర హీరోయిన్లకు గుబులు పుట్టిస్తోంది. 41 ఏళ్ల వయసులోనూ ఏమాత్రం తరగని అందం.. చేతినిండా సినిమాలతో బిజీగా ఉంటుంది. ఇటీవలే ఓ భారీ బ్లా బస్టర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన ఈ అమ్మడు.. ఇప్పుడు మరో మూవీతో థియేటర్లలో సందడి చేయబోతుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు.. పెళ్లి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆమె మరెవరో కాదు.. త్రిష. నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. అయితే త్రిష ప్రేమ, పెళ్లి గురించి రోజుకో న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే ఎన్నోసార్లు త్రిష పెళ్లి గురించి వార్తలు రాగా.. తాజాగా మరోసారి వివాహం గురించి తన అభిప్రాయాన్ని బయటపెట్టింది. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని తెలిపిందే. ప్రస్తుతం త్రిష థగ్ లైఫ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా పాల్గొన్న త్రిష.. తాజాగా తనకు పెళ్లి పై ఉన్న అభిప్రాయాన్ని బయటపెట్టింది. మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటి ? అని అడగ్గా.. త్రిష మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకంలేదు. నాకు పెళ్లి అయినా ఓకే.. కాకపోయినా ఫర్వాలేదు" అంటూ చెప్పుకొచ్చింది.

# మలయాళంలో హిట్.. తెలుగు రిలీజ్ ఎప్పుడంటే?



గతేడాది రిలీజైన మలయాళ డబ్బింగ్ సినిమా 'ప్రేమలు'.. తెలుగు ప్రేక్షకుల్ని కూడా బాగానే అలరించింది. ఇందులో హీరోగా చేసిన నస్లేన్ ఇప్పుడు మరో క్రేజీ మూవీతో టాలీవుడ్ లోకి రాబోతున్నాడు. ఆ చిత్ర ట్రైలర్ ని తాజాగా రిలీజ్ చేశారు. ఈ నెల 10న మలయాళంలో రిలీజైన 'జింఖానా' సినిమా హిట్ అయింది. మెగాస్టార్ మమ్ముట్టి 'బజూక'తో పోటీపడి మరీ ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు ఏప్రిల్ 25న తెలుగులోనూ రిలీజ్ చేయబోతున్నారు. ట్రైలర్ బట్టి చూస్తే.. అల్లెప్పీలో కొందరు ఆవారా కుర్రాళ్లు అనుకోకుండా బాక్సింగ్ నేర్చుకోవాల్సి వస్తుంది. ప్రారంభంలో కామెడీగానే ఉంటారు గానీ తర్వాత సీరియస్ బాక్సర్స్ అయిపోతారు. మరి చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది.



# మహేష్ బాబు మిస్సైన సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టిన రామ్ చరణ్

సాధారణంగా సినీరంగంలో ఒక హీరో మిస్సైన సినిమాను మరో చేయడం సహజం. కొన్నిసార్లు ఒక హీరో ఖాతాలో పడాల్సిన హిట్స్ మరో హీరోకు చేరుతుంది. అలాగే కొన్ని డిజాస్టర్స్ సైతం అందుకుంటారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న సినిమా కూడా అలాంటిందే. నిజానికి సూపర్ స్టార్ మహేష్ బాబు చేయాల్సిన ఈ సినిమా అనుకోకుండా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో భారీ విజయాన్ని అందుకున్నారు రామ్ చరణ్. తెలుగు చిత్రపరిశ్రమలో కృష్ణ వారసుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు మహేష్, రాజకుమారుడు, యువరాజు, మురారి వంటి చిత్రాలతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఇక పోకిరి సినిమా తర్వాత మహేష్ కెరీర్ ఒక్కసారిగా మారిపోయింది. పోకిరి సినిమాతో అటు మాస్ హీరోగాను ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అయితే మీకు తెలుసా.. మహేష్ బాబు చేయాల్సిన ఓ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు చరణ్. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా..? అదే ఎవడు. వంశీ పైడిపల్లి మొదట ఈ సినిమాని మహేష్ బాబుతో తీయాలని భావించారట. అయితే అప్పటికే వరుస సినిమాలతో మహేష్ బాబు బిజీగా ఉండడంతో రెండేళ్లు సమయం పడుతుందని తెలిసిందట. మహేష్ బాబు హీరోగా.. జూనియర్ ఎన్టీఆర్ ను అతిథి పాత్రలో తీసుకోవాలని భావించారట. కానీ ఆ సమయంలో తారక్ ఈ గెస్ట్ రోల్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదట. దీంతో ఈ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ సినిమాలో మహేష్ బాబు స్థానంలో రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ స్థానంలో అల్లు అర్జున్ నటించారు. ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో కాజల్, శ్రుతి హాసన్ హీరోయిన్లుగా నటించగా.. ఈ చిత్రంలోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయ్యాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహేష్ బాబు డైరెక్టర్ రాజమౌళీ తెరకెక్కిస్తున్న సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అటు రామ్ చరణ్ పెద్ది మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.



# తెలుగు నటుడి కారు బీభత్సం..

### వాహనాలపైకి దూసుకెళ్లడంతో ఇద్దరికి గాయాలు

తమిళనాడు చెన్నైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. తెలుగు నటుడు, జాతీయ అవార్డు గ్రహీత బాబీ సింహా కారు బీభత్సం సృష్టించింది. ఎక్కడుతంగల్ - చెన్నై ఎయిర్‌పోర్ట్ రోడ్డులో అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబీ సింహా కారు ఎక్కడుతంగల్ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తోంది. ఈ క్రమంలో అలందూర్ మెట్రో స్టేషన్ వైపు ఉన్న కత్తిపార ఫ్లైఓవర్ దిగుతుండగా కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఘటన సమయంలో నటుడు కారులో లేడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ప్రమాదంలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు సహా ఆరు వాహనాలు దెబ్బతిన్నాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని డ్రైవర్ పుష్పరాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో కారు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు చెన్నై ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాబీ సింహా.. చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య', కమల్ హాసన్ నటించిన 'భారతీయుడు-2', రవితేజ 'డిస్కో రాజా', రజాకార్ తదితర చిత్రాల్లో నటించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,